నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
ఆదివారం 16 జులై 2023

అధిక ఫీజులను అరికట్టాలని వినతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

జిల్లాలో ఉన్నప్రయివేటు పాఠశాలల్లో అధిక ఫీజులు వసూళ్లను అరికట్టాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ ఆధ్వర్యంలో శనివారం డీఈవో కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు తనిఖీలు నిర్వహించి గుర్తింపులేని, అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఆ సంఘం జిల్లా కన్వీనర్ వనగంటి వెంకటేష్ యాదవ్, బిల్లా సంతోష్ నేత రామకృష్ణ గౌడ్, మధుకర్, శీనులు పాల్గొన్నారు.

వంతెన మంజూరు చేయాలని వినతి

నవతెలంగాణ -భూదాన్‌పోచంపల్లి

మండలంలోని మెహర్‌నగర్, జలాల్పూర్ గ్రామాల మధ్యవంతెన మంజూరు చేయాలని కోరుతూ వైస్ ఎంపీపీపాక వెంకటేష్ ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ త్వరలోనే వంతెన నిర్మాణాన్ని మంజూరు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిర్పంగి స్వాతి వెంకటేష్, ఉప సర్పంచ్ ఆకుల రామచంద్ర, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలువేరు బాల నరసింహ, గ్రామ శాఖ అధ్యక్షుడు లింగస్వామి, నాయకులు రేవల్లి శీను, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను మట్టి కర్పించాలి

- కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాలి
- అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానం
- మార్కెట్ చైర్మెన్, పాలక వర్గం ప్రమాణ స్వీకారంలో ఎంపీ లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే భాస్కరరావు, ఎమ్మెల్సీ కోటిరెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అభివృద్ధి పథంలో తీసుకెళుతున్న కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాలని, కాంగ్రెస్‌ను మట్టికర్పించాలని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి కోరారు. అవంతిపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం మార్కెట్ యార్డులో నిర్వహించారు. అంతముందు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి రాజీవ్ చౌక్ మీదుగా అవంతిపురం వరకు రైతులతో భారీ ర్యాలీ నిర్వహించారు. మార్కెట్ యార్డులో కార్యవర్గం చేత వారు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 4వేలు పింఛన్ ఇస్తామని ప్రకటిస్తున్నారని ముందుగా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో 4వేలు పెన్షన్ ఇవ్వాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ తమ పాలిత రాష్ట్రాలలో పింఛన్ పెంచి ఇచ్చి ఆ తర్వాత ఇక్కడ మాట్లాడాలని చెప్పారు. ఏనాడు వ్యవసాయం చేయని రేవంత్ రెడ్డి వ్యవసాయానికి మూడు గంటలు కరెంట్ సరిపోతుందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మూడు గంటలు కరెంటు ఇస్తే కాంగ్రెస్ కావాలో... 24 గంటలు కరెంటు ఇచ్చే కేసీఆర్ కావాలో ప్రజలు తెలుసుకోవాలన్నారు. కాంగ్రెస్లో అందరూ ముఖ్యమంత్రులేనని, 15 రోజులకు ఒక ముఖ్యమంత్రిని మార్చిన సమయం సరిపోదని విమర్శించారు. నియోజకవర్గంలో 1,960 మందికి బీసీ రుణాలు అందిస్తున్నామని తెలిపారు.

నూతన కమిటీకి సన్మానం

మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా బైరాం బుచ్చయ్య, వైస్ చైర్మెన్ కుందూరు వీర కోటిరెడ్డితో పాటు డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మార్కెట్ కమిటీ అధికారులు సిబ్బంది, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కమిటీ, ఫర్టిలైజర్స్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో నూతన కమిటీకి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, ఆర్డీఒ చెన్నయ్య, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఏడీఏ నాగమణి, మార్కెట్ ఏడీ శ్రీకాంత్, కార్యదర్శి శ్రీధర్, పీఏసీఎస్ చైర్మెన్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పంటలను కచ్చితంగా నమోదు చేయాలి

- కలెక్టర్ పమేలా సత్పతి



నవతెలంగాణ - భువనగిరి

ప్రతి గుంటలో సాగుచేసిన పంటను కచ్చితంగా నమోదు చేయాలని, రైతు బీమాలో ప్రతి రైతు నమోదు అయ్యేలా క్షేత్ర స్థాయిలో చర్యలు చేపట్టాలని కలెక్టర్ పమేలా సత్పతి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ అధికారులతో ఆమె సమావేశమై పంటల నమోదు, రైతుబీమా, ఎరువుల పరిస్థితిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో లక్షా 40 వేల 482 ఎకరాల్లో పంటల నమోదు జరిగిందన్నారు. 59 వేలా 374 ఎకరాల్లో వరినాట్లు పూర్తి అయ్యాయని, 72 వేలా 625 ఎకరాల్లో పత్తి, 677 ఎకరాల్లో కందులు, 16 వేలా 53 ఎకరాల్లో పండ్లు, కూరగాయలు వేసినట్టు తెలిపారు. ఇంకా లక్షా 62 వేల ఎకరాల్లో వరి నాట్లు వేయాల్సి ఉందని తెలిపారు. ఇప్పటి వరకు 56 వేలా 296 ఎకరాలలో పంట నమోదును ఆన్ లైన్ చేయడం జరిగిందని తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రతి గుంటలో సాగు చేయబడిన పంట వివరాలు నమోదు చేయాలని, సబ్ సర్వే నెంబరు ప్రకారం నమోదు చేయాలని, పంట వేశాక 4 వారాల లోపు ఆగష్టు 15 లోగా పంటల నమోదు పూర్తి చేయాలని, ఎడిఎ లు, ఏఓ లు పర్యవేక్షించాలని ఆదేశించారు..ఆగష్టు 5 లోగా అర్హులైన ప్రతి రైతును రైతు బీమా పథకంలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో 2,66,881 మంది రైతులు ఉన్నారని, వీరిలో గతేడాది లక్షా 15 వేల 905 మంది రైతులు రెన్యువల్ అయ్యారని, పాస్ బుక్ పొంది రెన్యువల్ చేయించుకోని రైతులు 57 వేలా 826 మంది ఉన్నారని తెలిపారు. యూరియా కొరత లేదని ఈనెలాఖరు వరకు సంబంధించి 7010 మెట్రిక్ టన్నుల యూరియాకు 9584 మెట్రిక్ టన్నుల యూరియా ఉందని, డీఏపీ సంబంధించి 3575 మెట్రిక్ టన్నులకు గాను 1972 మెట్రిక్ టన్నులు ఉందని, పొటాష్ సంబంధించి 1062 మెట్రిక్ టన్నులకు గాను 344 మెట్రిక్ టన్నులు ఉందని, కాంప్లెక్స్ సంబంధించి 4925 మెట్రిక్ టన్నులకు గాను 6016 మెట్రిక్ టన్నులు ఉందని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్లు నీలిమ, వెంకటేశ్వర్లు, నీలిమ, ఏఓలు, వ్యవసాయ విస్తరణాధికారులు పాల్గొన్నారు.

కల్లుగీత వృత్తిని ఆధునీకరిస్తాం

- గీత కార్మిక కార్పొరేషన్ చైర్మెన్ పల్లె రవికుమార్

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం



కల్లు గీత వృత్తిని ఆధునీకరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని గీత కార్మిక కార్పొరేషన్ రాష్ట్ర చైర్మెన్ పల్లె రవికుమార్ అన్నారు.శనివారం మండల కేంద్రంలో గౌడ సంఘం,గీత పనివారాల సంఘం, కంఠమహేశ్వర దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కల్లుగీత వృత్తిని ఆధునికరించే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతగా సేఫ్టీ కిట్లను అందజేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే నీరా కేంద్రాలను ఏర్పాటు చేసిన ప్రభుత్వం రానున్న కాలంలో కల్లు బార్లను ఏర్పాటు చేసే యోచనలో ఉందన్నారు.గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ప్రానాన్ని పణంగా పెట్టి పని చేస్తున్న కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.రాష్ట్రంలో 2లక్షలా68, వేల కార్మికులు ఉన్న ఈ వృత్తిని గాలికి వదిలేశారన్నారు. వీలైనంత త్వరలో మండలంలోని సర్వేల్ గ్రామంలో నీరా కేంద్రాన్ని ప్రారంభిస్తామన్నారు.గీతన్న భీమా తీసుకు వస్తామని.కొత్త సంఘాలకు సభ్యత్వాలు ఇస్తామన్నారు.లైసెన్సులు లేకుండ చెట్టు ఎక్కుతున్న కార్మికులకు తక్షణమే లైసెన్స్ ఇప్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వీరమళ్ల బానుమతి వెంకటేశం,సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపా అధ్యక్షులు సూర్వి యాదయ్య, ఆ సంఘం నాయకులు పందుల యాదగిరి,నీళ్ల గాల్లయ్య,పలకుర్ల యాదయ్య,పాలకుర్ల సతీష్, మగుదాల సత్తయ్య,రాపర్తి కరుణాకర్,జి.శ్రీరాములు,బద్దం యాదయ్య, వీరమళ్ళ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-మునగాల

మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఎలకాబిందునరేందర్‌రెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం మొక్కు బడిగా కొనసాగింది.ప్రతి మూడునెలలకు ఒకసారి జరిగే ఈ సమావేశాలకు కనీస ప్రాధాన్యతలేకుండా పోయింది.సమావేశానికి పలువురు అధికారులు గైర్హాజరయ్యారు.ప్రజాప్రతినిధులు కూడా సమావేశాలకు దుమ్మా కొడుతున్నారు.వాస్తవంగా ఈ నెల13న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.ఈ మేరకు కొంతమంది ప్రజాప్రతినిధులకు ఆహ్వానపత్రాలను పంపించారు.అందులో మునగాల జెడ్పీటీసీకి బదులుగా నడిగూడెం జెడ్పీటీసీ పేరును ముద్రించారు.పొరపాటు ను గమనించిన సింగిల్ విండో చైర్మెన్ అధికారుల దృష్టికి తెచ్చారు.జరిగిన పొరపాటుతో సమావేశం15కు వాయిదా వేసుకున్నారు.అటు తరువాత సమావేశం ఎప్పుడు నిర్వహించేది తమకు తెలియరాలేదని కొంత ప్రజాప్రతినిధులు మొత్తుకుంటున్నారు.దీంతో సమావేశానికి పూర్తిస్థాయిలో ఎంపీటీసీలు, సర్పంచులు, సింగిల్ విండో చైర్మెన్లు హాజరు కాని పరిస్థితి నెలకొన్నది.ఫలితంగా సమావేశ హాల్‌లో మొత్తానికి మొత్తంగా ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి.అధికారులు, ప్రజాప్రతినిధులు సమావేశానికి హాజరుకాక పోవడంపై ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు.డుమ్మా కొట్టిన అధికారులపై చర్యలు తీసుకుంటామని ఎంపీపీ హెచ్చరించినా ఫలితం కనిపించడం లేదు.గ్రామాల్లో ప్రజా సమ స్యలను అధికారులు పట్టించుకోవడం లేదని నారాయణగూడెం సర్పంచ్ గోపిరెడ్డి వెంకటరెడ్డి సభ దృష్టికి తెచ్చారు.కేంద్రం నుండి గ్రామ పంచాయతీకి మంజూరైన నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళిస్తుందని ఆరోపించారు.ఈజీఎస్ నిధులు గ్రామాలకు మంజూరు కావడం లేదని విమర్శించారు.సమావేశంలో ముఖ్యమైన సమస్యలు చర్చకు రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కనీసం సమావేశంలో ఎలాంటి ఎజెండా లేకుండానే ప్రారంభమై గంటసేపట్లోనే ముగిసిపోతున్నాయని ప్రజాప్రతినిధులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

కార్మికుల...కష్టాలు

- అర కొర వేతనాలతో మిషన్ భగీరథ కార్మికుల ఇబ్బందులు
- జీతాల కోసం అధికారుల చుట్టూ ప్రదక్షిణ
- నిబంధనలను పక్కకు నెట్టిన జీవీపీఆర్ సంస్థ
- ఆర్థిక ఇబ్బందులతో కార్మికురాలి ఆత్మహత్య
- ఆందోళనలో మరి కొంతమంది కార్మికులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లాలో మిషన్ భగీరథ ఆపరేషన్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా జిల్లాలో సీయాన్ ఇన్ ఫ్రా, రాఘవ కన్‌స్ట్రక్షన్స్, జీవీపీఆర్ కాంట్రాక్ట్ ఏజెన్సీల కింద సుమారు 800కు పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరంతా జీతాల కోసం ప్రతి నెలా ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. అసలే అంతంత మాత్రం జీతాలు. ఎప్పుడు వస్తాయో.. అసలు వస్తాయో రావు తెలియని పరిస్థితి వారిది. జీతాల కోసం ప్రతి నెలా అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయడమే వారి పని అయ్యింది. ఆపరేషన్ మేనేజ్‌మెంట్ విభాగంలో పనిచేస్తున్న పంపు హౌస్ ఆపరేటర్లు, లైన్మెన్లు, గార్డేరియన్లు, తదితరులు జీతాల కోసం పడరాని కష్టాలు పడుతున్నారు. పంపు హౌస్ నుండి గ్రామాలకు నీటి సప్లై అయ్యేవరకు కాంట్రాక్టు ఉద్యోగులే పర్యవేక్షిస్తారు. గార్డేరియన్లు మొక్కలు కత్తిరించడం, ఆఫీస్లు క్లీన్ చేయడం వంటి పనులు చేస్తూ ఉంటారు. అయితే చేసిన పనికి వేతనం రాక కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారి జీతాలు నెలకు రూ.9 వేల నుండి 12 వేల వరకు మాత్రమే ఉంటాయి. అగ్రిమెంట్ ప్రకారం కార్మికులకు కాంట్రాక్టర్లే ప్రతి నెలా జీతాలు ఇవ్వాలి. ఐదేండ్ల వరకు ఉద్యోగుల జీతాలు ఏజెన్సీలే చూసుకోవాలి. కాంట్రాక్టు సంస్థలకు బిల్లులు వచ్చినా రాకున్నా ప్రతినెలా కార్మికులకు వేతనాలు చెల్లించాల్సిన బాధ్యత వారిది. జిల్లాలో మూడు కాంట్రాక్టు సంస్థలు ఉన్న కొందరు కాంట్రాక్టర్లు ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదని కార్మికులు ఆరోపిస్తున్నారు.

కాంట్రాక్ట్ సంస్థలు సంబంధిత శాఖ నుండి జీతాలు రావడం లేదన్న సాకుతో ఏజెన్సీలు ఉద్యోగాలకు జీతాలు ఇవ్వడం లేదు. జిల్లాలో ఉన్న మూడు కాంట్రాక్ట్ ఏజెన్సీ సంస్థలలో జీవీపీఆర్ కాంట్రాక్ట్ సంస్థ ఉద్యోగులకు సరైన సమయంలో జీతాలు ఇవ్వకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. మూడు ఏజెన్సీ సంస్థలకు సంబంధించి కేవలం జీవీపీఆర్ సంస్థ మాత్రమే మూడు నెలలుగా కార్మికులకు వేతనాలు చెల్లించడం లేదు. గత మార్చి నెల వరకు వేతనాలు చెల్లించిన సంస్థ మూడు నెలలుగా కార్మికులకు వేతనాలను ఇవ్వలేదు. దీంతో జీవీపీఆర్ కాంట్రాక్టు ఏజెన్సీ కింద పనిచేస్తున్న 30 మంది కార్మికులలో ఇప్పటికే ఏడాది క్రితం కార్మికుడు చనిపోయాడు. కాగా గురువారం ఓ మహిళా కార్మికురాలు జీతాలు సరిగా రావడం లేదని, ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్య చేసుకుంది. వేతనాలు సరిగా రాక ఆర్థిక ఇబ్బందులతో కార్మికులు ఒక్కొక్కరు చనిపోవడంతో మిగతా కార్మికులు ఆందోళనలో చెందుతున్నారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేస్తానన్న ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకొని ప్రస్తుతం వివిధ శాఖల్లో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న వారందరిని పర్మినెంట్ చేసి ఆ వ్యవస్థను రద్దు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



జిల్లాలో కాంట్రాక్టు ఏజెన్సీలు... కార్మికులు..

స్వచ్ఛమైన సాగునీటిని జనాలకు సప్లై చేసే కార్మికులు జిల్లాలో సుమారు 800కు పైగా ఉన్నారు. వీరంతా నిత్యం జిల్లాలో ఉన్న 525 హ్యాబిటేషన్లకు నిత్యం నీటిని సప్లై చేస్తూ ఉంటారు. అయితే సియాన్ ఇన్‌ఫ్రా, రాఘవ కన్‌స్ట్రక్షన్, జీవీపీఆర్ ప్రయివేటు ఇంజనీరింగ్ కంపెనీల పరిధిలో కార్మికుల నియామకం, నిర్వహణ ఉంది. సియాన్ ఇన్ ఫ్రా పరిధిలో లైన్మెన్లు, సూపర్వైజర్లు, గార్డెరియన్లు పనిచేస్తూ ఉండగా రాఘవ కన్‌స్ట్రక్షన్ కింద పంప్ సెట్‌లు, మోటాళ్ళు రిపేరు చేసేవారు తదితరులు ఉండగా జీవీపీఆర్ కింద 30 మంది కార్మికులు ఇతర పనులు పనిచేస్తున్నారు.

జీవీపీఆర్.. ఎప్పుడు అలస్యమే...

కార్మికులకు జీతాలు చెల్లించడంలో జివిపిఆర్ సంస్థ ఎప్పుడు నిర్లక్ష్య ధోరణినే వ్యవహరిస్తుంది. జిల్లాలో ఉన్న మిగతా రెండు కాంట్రాక్ట్ ఏజెన్సీ సంస్థలు కార్మికులకు సరైన సమయంలో జీతాలను చెల్లిస్తున్నప్పటికీ జివిపిఆర్ మాత్రమే సమయానికి జీతాలు చెల్లించకుండా కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. అగ్రిమెంట్ ప్రకారం కార్మికులకు సంబంధించి చేయించిన పనికి ప్రతినెలా వేతనాలు చెల్లించడం, ఇన్సూరెన్స్ ఈఎస్ఐ కార్డ్ వంటి సౌకర్యాలు కల్పించాలి. కానీ చేసుకున్న ఒప్పందాన్ని పక్కకు తోసి మూడు నెలలు నుండి ఐదు నెలల కు ఒకసారి అరకోర వేతనాలను కార్మికులకు చెల్లిస్తూ సంస్థ నిర్వాహకులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

ప్రతినెలా 1వ తేదీనే వేతనాలు చెల్లించాలి
దండేపల్లి సత్తయ్య (సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి)



కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులందరికీ ముఖ్య మంత్రి ఇచ్చిన హామీ ప్రకారం ప్రతినెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలి. మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు ఆందోళన చేసిన సందర్భంలో ఒక నెల వేతనాలు వేయడం మళ్ళీ ఐదు ఆరు నెలలు పెండింగ్లో ఉంచడం అలవాటుగా మారింది. జీవీపీఆర్ సంస్థ కార్మికులను వేధింపులకు గురిచేస్తుంది. తెలంగాణ ఏర్పాటు చేసుకున్న సందర్భంలో కాంట్రాక్టు వ్యవస్థ ఒక దోపిడీ వ్యవస్థ అని కాంట్రాక్టర్ సోర్సింగ్ విధానం లేకుండా చేస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

అవి అరకోరా వేతనాలు... అవి కూడా సమయానికి రావు. కార్మికులు ఇబ్బందులు పడుతున్నా.. ఆత్మహత్యలు చేసుకున్నా తమకేమీ పట్టనట్టు తీరు మార్చుకోకుండా వ్యవహరిస్తున్న కాంట్రాక్టు సంస్థలు. మిషన్ భగీరథలో పనిచేసే కార్మికుల బాధలు అన్ని ఇన్నీ కావు. జనం దాహార్తిని తీర్చే కార్మికుల కష్టాల దాహం తీర్చేవారు లేకుండా పోయారు. జీతాలు సమయానికి చెల్లించాలంటూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎన్నిసార్లు సమ్మెలు చేపట్టినా పట్టించుకునే వారు కరువయ్యారు. అరకొర వేతనాలతో కాలం వెల్లదీస్తున్న మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసరాల ధరలు.. మరోవైపు కాంట్రాక్టర్లు, ఏజెన్సీలు పట్టించుకోకపోవడంతో జీతాలు లేక కార్మికులు పలు కష్టాలు పడుతున్నారు. సంబంధిత కాంట్రాక్టు ఏజెన్సీ సంస్థలు నేటి వరకు మూడు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చేసే పనికి వేతనం రాక పూట గడవడం కష్టంగా మారిందని కార్మికులు వాపోతున్నారు.





అనాథలైన చిన్నారులు

జీతం రాక కార్మికురాలి ఆత్మహత్య...

సరైన సమయంలో జీతం రాక ఆర్థిక ఇబ్బందులు తాలులేక మిషన్ భగీరథలో కంట్రోలర్ రూమ్ ఆపరేటర్‌గా పని చేసిన జిల్లా కేంద్రంలోని పానగలుకు చెందిన సింగం మహేష్ ఏడాదిక్రితం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అయినా కూడా వేతనాలు సకాలంలో చెల్లించడంలో సదరు కాంట్రాక్ట్ ఏజెన్సీలు తమ తీరును మార్చుకోలేదు. అవే అరకోర వేతనాలు..అదే మూడు నుండి ఐదు నెలలకు చెల్లిస్తున్నారు. దీంతో ఆర్థిక ఇబ్బందులు తాళలేక మరొక కార్మికురాలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటుచేసుకుంది. సింగ మహేష్ భార్య సింగం పుష్పలత(26) అదే ఆర్థిక ఇబ్బందులతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. వచ్చే వేతనం సరిపోక నెల నెల జీతం రాక ఆర్థిక ఇబ్బందులు తాళలేకనే ఆత్మహత్య చేసుకున్నట్లు సూసైడ్ లేఖలో పేర్కొంది. భార్యాభర్త ఇద్దరు చనిపోవడంతో ఇద్దరు చిన్నారులు అనాథలయ్యారు. మిషన్ భగీరథ కార్మికులు శుక్రవారం పానగల్‌లో ఉన్న కార్యాలయం వద్దధర్నా చేయడంతో సదరు జీవీపీఆర్ సంస్థ మహేష్ కుటుంబానికి 9 లక్షల రూపాయలు ఆర్థిక సాయం చేయడానికి ఒప్పుకుంది.



స్వచ్ఛ సర్వేక్షన్ సర్వేలో రాష్ట్రంలో మొదటిస్థానంలో కోదాడ

- మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-కోదాడరూరల్

స్వచ్ఛ సర్వేక్షన్ సర్వేలో రాష్ట్రంలో మొదటి స్థానంలో కోదాడ మున్సిపాలిటీ కొనసాగుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ సర్వేక్షన్ 2023 సర్వే నిర్వహణలో భాగంగా ఆర్పీలు, ఇతర మున్సిపల్ సిబ్బంది కృషి అభినందనీయమని, ఇప్పటివరకు 18000 మంది పౌరుల ఫీడ్‌బ్యాక్‌తో సర్వే నిర్వహణలో కోదాడ పురపాలక సంఘం ముందంజలో ఉన్నదని, మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో తెలిపారు.అలానే ఇంకొంత ఉత్సాహంతో ప్రతి ఒక్కరూ సర్వే నిర్వహిస్తూ పట్టణాన్ని రాష్ట్రంలో మొదటి స్థానంలో చివరివరకు నిలపాలని, ప్రతి ఒక్కరూ ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, పారవీరయ్య, వెంకన్న, భవాని,మున్సిపల్‌అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన గిరిజనులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ధర్నా



నవతెలంగాణ-మేళ్లచెర్వు

అర్హులైన గిరిజనులందరికీ ఇంటిస్థలాలివ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండలంలోని హేమ్లాతండావాసులు శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండలకార్యదర్శి వట్టెపుసైదులు మాట్లాడారు.మండలంలోని హేమ్లాతండాల్లో గిరిజనులకు ఇంటి స్థలాలకు 1998లో అప్పుడున్న గవర్నమెంట్ 12 ఎకరాలు భూమిని కొనుగోలు చేసిందన్నారు. ఇప్పటివరకు ఆ భూమిని పేదలకు పంపిణీ చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పేదలకు ఇంటి స్థలాలను పంపిణీ చేసి గృహలక్ష్మీ పేదలకు ఇవ్వాలని కోరారు.అనంతరం మండలవ్యాప్తంగా ప్రభుత్వ భూములు పేదలకు ఇంటి స్థలాలకు వెంటనే పంపిణీ చేయాలని కోరారు.

వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-త్రిపురారం

బాలికలను వేధింపులకు గురిచేసే విద్యార్థుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని షీ టీమ్ ఏఎస్ఐ రమణరెడ్డి అన్నారు. శనివారం త్రిపురారం మండలంలోని చెన్నైపాలెం ఉన్నత పాఠశాలలో షీటీమ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలని, అనవసర విషయాల్లో జోక్యం చేసుకోరాదని సూచించారు. విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకన్ననాయక్, ఉపాధ్యాయులు గోపి, సత్యనారాయణ, సైదయ్య, అంజమ్మ, సైదులు, మక్ష నాయక్, నర్సింహ స్వామి, మలోత్ దశరథ్‌నాయక్, శ్రీనివాస్, శ్రీదేవి, దుర్గామల్లేశ్వరి, జ్యోతి, తిర్పమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి టీడీపీ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలుగుదేశం పార్టీ నల్లగొండ నియోజకవర్గ ఇంచార్జి ఎల్వీ.యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం వాల్ పోస్టర్‌ను రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమం ద్వారా అన్ని గ్రామాలలో కార్యక్రమాలు చేపట్టి తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధిని వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పట్టణ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, కనగల్ మండల పార్టీ అధ్యక్షులు దోటి సైదులు, నల్లగొండ పార్లమెంట్ కార్యదర్శి ఎంకేఏ. సిద్ధిక్, నాయకులు దాడి మధుసూదన్‌రెడ్డి, గంగాధర్ స్వరాజ్, వీర్ల పరమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



నవతెలంగాణ-చండూరు

గ్రామపంచాయతీ కార్మికులు సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కుల వివక్ష పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ డిమాండ్ చేశారు. శనివారం పదో రోజుకు చేరిన కార్మికుల సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. జీపీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మోగుదల వెంకటేశం, తోటి సుజాత కట్ల సతీష్, బరిగల దాసు, బిక్షమయ్య, సైదులు, వెంకన్న, మహేందర్, పుష్పలత, యాదగిరి, ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ డిమాండ్



చేశారు. చిట్యాల సెంటర్లో గత పది రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు శనివారం డివైఎఫ్ఐ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా మల్లం మహేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్, డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి జిట్టా రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు వడ్డగానే మహేష్, డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు పంది నరేష్, డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి అవిశెట్టి కిరణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : గ్రామపంచాయతీ కార్మికులను రెగ్యులరైజ్ చేసి కనీస వేతనం 19,500 చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శనివారం 10వ రోజు చేరుకుంది. ఈ సందర్భంగా వారికి సీపీఐ(ఎం) నార్కట్‌పల్లి ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయన్న, మండల కమిటీ



సభ్యులు కొప్పు శ్రవణ్, దండు రవి, ఆమనగంటి ఐలయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నల్లగొండకలెక్టరేట్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి వారి సమ్మెను విరమింప చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నల్లగొండలో చేస్తున్న నిరవధిక సమ్మె శనివారంతో 10వరోజుకు



చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కాశీమల్ల రాములు, సోషల్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరిగి ఎల్లేష్, వడ్డేపల్లి యాదయ్య, పోలే నాగమణి దున్న అనిల్ కుమార్, పొట్టపంగి సైదులు, కొత్తపల్లి నరేష్, శ్రీకాంత్, మేకల నరసింహ, వాణి, సమీనా, రేణుక, భద్రయ్య నాగమణి తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె నాంపల్లిలో 10వ రోజు శనివారం కొనసాగింది. ఈ సమ్మెకు మండలంలోని మహమ్మదాపురం గ్రామా సర్పంచ్ మలిగిరెడ్డి చంద్రారెడ్డి మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు నాంపల్లి నరేష్, గాదెపాక మరియమ్మ, వెంకటయ్య, యాదగిరి, హరికృష్ణ, స్వామి, జుమీ లాల్, జైపాల్‌రెడ్డి, లక్ష్మయ్య, ఉశయ్య, యాదయ్య,సైదమ్మ పాన్కు, రవితేజ, పార్వతమ్మ, సులోచన తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : ప్రభుత్వం పంచాయతీ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా తక్షణమే సమస్యలు పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శనివారం మర్రిగూడ మండల కేంద్రంలో జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె 10వ రోజుకు చేరుకున్న సందర్భంగా సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్రవ్యాప్తంగా జేఏసీ ఆధ్వర్యంలో కార్మికుల సంఘాలను ఏకం చేసి పోరాటాలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, సీపీఐ మండల అధ్యక్షులు ఈదుల బిక్షంరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్, కొండ్రెడ్డి గిరి, గ్రామపంచాయతీ



యూనియన్ మండల కార్యదర్శి ఊరు పక్క లింగయ్య, పెరుమాండ్ల మంజుల, పోలేపల్లి రాములు, తదితరులు పాల్గొన్నారు.

కేతపల్లి : గ్రామపంచాయతీ కాంగ్రెస్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు ఏడాకుల కోటయ్య డిమాండ్ చేశారు. కేతేపల్లి మండలంలో ఎంపీడీవో ఆఫీస్ ముందు పదవరోజు సమ్మెలో భాగంగా శనివారం శిబిరం వద్దనే వంటావార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షుడు ఏ.కోటయ్య, జి. ఆశీర్వాదం, ఎం.సైదులు, లింగయ్య, వెంకటాచారి చంద్రయ్య, వెంకటయ్య, భద్రయ్య, దేవయ్య, నరేందర్, పరమేష్, విజయకుమార్, ఆదామ్, మంగమ్మ, జ్యోతి, శోభ యాదగిరి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

తండాలను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దే

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ



తండాలను అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని దేవరకొండ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం మన ఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు కార్యక్రమం భాగంగా దేవరకొండ మండలం అచ్చమ్మకుంట తండాలో రూ.20లక్షల అభివృద్ధి పనులకు, గన్యా నాయక్ తండాలో రూ.20లక్షల అభివృద్ధి పనులకు,సూర్య తండాలో రూ.20లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 500 జనాభా దాటిన 2వేల 471 గిరిజన తండాలను, గూడేలను గ్రామ పంచాయితీలుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్ గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు టీవీ యాస్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నేనావత్ శ్రీను, నేనావత్ లోచన్‌సింగ్, కాశీరెడ్డి రవీందర్‌రెడ్డి, కడరీ సైదులు, స్థానిక సర్పంచులు నేనావత్ బుజ్జికుమార్, నేనావత్ గోపాల్, రేపని ఇద్దయ్య జైహింద్‌రెడ్డి, జర్పుల సర్య, తదితరులు పాల్గొన్నారు.

'పేదలందరికీ ఇండస్థలాలు కేటాయించాలి'

నవతెలంగాణ- చిట్యాలటౌన్



ఊరుమడ్ల గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలంతోపాటు గృహ నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య డిమాండ్ చేశారు. చిట్యాల తహశీల్దార్ కార్యాలయం ముందు శనివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఉరుమడ్ల గ్రామస్తులు ధర్నా చేసి తహశీల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏండ్ల తరబడి పేదలు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతున్నా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్థలాలు మంజూరు చేయకపోవడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పామనుగుళ్ళ అచ్చాలు, మండల నాయకులు ఐతరాజు నర్సింహా, బెలిజ మల్లయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు పంది నరేష్, లోడె విష్ణుమూర్తి, కిరణ్, యాదయ్య, సత్తయ్య, రాములు, లక్ష్మీ, సువర్ణ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

కోరం లేనందున జనరల్ బాడీ సమావేశం వాయిదా

నవతెలంగాణ-చండూరు

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో కోరం లేనందున జనరల్ బాడీ సమావేశాన్ని రేపటికి వాయిదా వేసినట్లు ఎంపీడీవో యాకూబ్ నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సత్తయ్య మృతి



నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పుట్ట సత్తయ్య గుండెపోటుతో శనివారం ఉదయం స్థానిక అమరవీరుల స్మారక భవనంలో తుది శ్వాస విడిచారు. సత్తయ్య 1996 లో చందుపట్ల గ్రామ సర్పంచిగా, 2001లో చందుపట్ల గ్రామ ఎంపీటీసీగా ఎన్నికై ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేశారు. పదవులు లేకున్నా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తుది శ్వాస విడిచే వరకు గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కాలినడకన ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరుగుతూ ప్రజల్లో తలలో నాలుకల మెలిగేవాడు. నేడు చందుపట్ల గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు పని చేసిన వ్యక్తి సత్తయ్య

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల

నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు ఎత్తిన ఎర్రజెండను దించకుండా ఉద్యమాల ఊపిరిగా సత్తయ్య పనిచేశాడని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల పేర్కొన్నారు. పుట్ట సత్తయ్య హఠాన్మరణం తమను తీవ్రంగా కలిసి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. సత్తయ్య సర్పంచిగా, ఎంపీటీసీగా గ్రామ అభివృద్ధితో పాటు మండల కమిటీ సభ్యుడిగా పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించారని ఆయన సేవలను కొనియాడారు. సత్తయ్య మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. సత్తయ్య మృతదేహంపై ఎర్రజెండాను కప్పి నివాళులర్పించిన వారిలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, పట్టణ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, నాయకులు యానాల కృష్ణారెడ్డి, చాపల అంజిరెడ్డి, వంటే పాక కృష్ణ ఏర్పుల తాజేశ్వర్, సాకుంట్ల నరసింహ తదితరులు ఉన్నారు.

పలువురు నాయకుల సంతాపం

పుట్ట సత్తయ్య మృతి పట్ల పలువురు నాయకులు



సంతాపం ప్రకటించారు. స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి యాతాకుల అంజయ్య మృత దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నివాళులర్పించిన వారిలో మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు ఉన్నారు.

బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం

- నాంపల్లిలో ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి పర్యటన

నవతెలంగాణ-నాంపల్లి



తెలంగాణ రాష్ట్రంలో మూడవసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం, మునుగోడు నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం నాంపల్లి మండలంలో పర్యటించిన ఆయన విలేకరులతో మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాలుగా పీడర్ ఛానల్ ఆక్రమణకు గురికావడంతో నాంపల్లి చెరువులోకి నీళ్లు రావడం పూర్తిగా ఆగిపోయి రెండు చెరువులు ఎండిపోయాయి. గత ఉప ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి శనివారం శేషిలేటి వాగు నుండి నాంపల్లి నాగుల చెరువు వరకు పీడర్ చానల్‌ను ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. రూ. 25 లక్షల రూపాయలు కేటాయించి తక్షణమే పీడర్ ఛానల్ మరమ్మతు పనులను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. కాలువ ఆక్రమణకు గురైన ప్రాంతంలో ఆ రైతులతో మాట్లాడి సహకరించాలని కోరారు. ఉప ఎన్నిక సందర్భంగా ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. చండూరు మండలంలోని ఇడికూడ నుండి కొండమల్లేపల్లి డబుల్ రోడ్డు నిర్మాణం పనులను రూ. 56 కోట్ల రూపాయలతో చేపట్టడం జరుగుతుందని అందుకు సంబంధించిన జీఓ రావడం జరిగిందని త్వరలో టెండర్లు పిలుస్తారని తెలిపారు. పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ శాఖల ద్వారా మండలంలోని పలు గ్రామాలకు బీటీ రోడ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. పెద్దాపురంలో గ్రామంలో ఎస్సీ కాలనీలో రోడ్లను పరిశీలించి సీసీ రోడ్ల నిర్మాణానికి అదేవిధంగా ఏడు సంవత్సరాల క్రితం నిర్మాణం మొదలుపెట్టి అసంపూర్తిగా ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సిడిపి నిధులు ఇవ్వనున్నట్లు తక్షణమే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. చిట్టెంపహాడ్ గ్రామంలో 20 సంవత్సరాల క్రితం నిర్మించిన పాఠశాల భవనాన్ని స్వాధీనం చేసుకోకపోవడంతో దానిని అదునుగా భావించిన కొందరు అదనపు గదుల కోసం నిర్మించిన బేస్మెంట్‌ను తొలగించి ఆ పాఠశాల స్థలాన్ని ధరణి రికార్డులలో ఎక్కించుకొని ఆక్రమించాలని చూస్తున్నారని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో పాఠశాలను సందర్శించి పాఠశాల స్థలాన్ని రికార్డులలో ఎక్కించుకున్న వారి పేరును పరిశీలించి రికార్డులను తొలగించాలని నాంపల్లి తహసీల్దారును చరవాణి ద్వారా కోరారు. అదేవిధంగా పాఠశాలకు కావలసిన మరమ్మతులు చేయించి ఉపయోగంలోకి తీసుకురావాలని అందుకు కావాల్సిన నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 11 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 2 లక్షల 35 వేల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు సమితి అధ్యక్షులు ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడపు నరసింహారావు, ఎంపీటీసీలు, సర్పంచులు, మార్కెట్, సింగిల్ విండో డైరెక్టర్లు రైతులు, ఇరిగేషన్ అధికారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వెంకటయ్య, ముత్తమ్మ మృతి బాధాకరం

- ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

నవతెలంగాణ-డిండి



మండలంలోని కందుకూరు గ్రామానికి చెందిన కుంభం వెంకటయ్య, నారిమల్ల ముత్తమ్మ మృతి బాధాకరమని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం డిండి మండలం కందుకూరు గ్రామంలో వారి మృత దేహాలకు పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి మృతి పార్టీకి లోటని తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూం నాగార్జునరెడ్డి, ఎంపీపీ సలహాదారుడు మాధవరం జనార్దన్ రావు, బొడ్డుపల్లి సంజీవ, ఉపుగంటి అంజల్ రావు, సూరి, జాన్‌రెడ్డి, అబ్దుల్లా, కుంభం సత్తయ్య, అయోధ్య, కొండల్, కుంభం మధు, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

24 గంటల్లో నలుగురికి గుండె చికిత్స



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని ఐకాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ రవిశంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆస్పత్రికి వచ్చిన నలుగురు గుండెపోటు బాధితులకు 24 గంటల్లోనే నలుగురికి స్టంట్ వేసి విజయవంతంగా చికిత్సను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవిశంకర్ విలేకరులతో మాట్లాడుతూ ఈమధ్య వయసుతో సంబంధం లేకుండా గుండెపోటు సమస్యతో ఆస్పత్రులకు వస్తున్న వారి సంఖ్య పెరిగిందని పేర్కొన్నారు. దీనివల్ల ప్రజల్లో కొంత ఆందోళన నెలకొని ఉందని, ఒకప్పుడుగుండెపోటు వస్తే హైదరాబాద్ లాంటి ప్రాంతాలకు వెళ్లేవారని, ఆస్పత్రులకు బాధితులను తీసుకువెళ్లే క్రమంలో సరైన చికిత్స అందక మార్గమధ్యలోనే ప్రాణాలను కోల్పోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని సుదూర ప్రాంతాలకు ప్రయాణం చేయాల్సిన అవసరం లేకుండా ఐకాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో గుండె జబ్బులకు అధునాతన పరికరాలతో మెరుగైన చికిత్సను అందిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ సదుపాయం ఉందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆరోగ్య సిబ్బంది పారదర్శకంగా పనిచేయాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



ఆరోగ్య సిబ్బంది పారదర్శకంగా పనిచేయాలని మండల పరిషత్ అధ్యక్షురాలు కొలను సునీతా వెంకటేష్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చిట్యాలలో కొలను సునీతా వెంకటేష్ అధ్యక్షతన జన ఆరోగ్య సమితి సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశం ఆమె మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లా వేళల అందిస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ సిబ్బంది పనితీరు, వైద్య సేవల గురించి ఆరతీసి, తనవంతు సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు వమర్ల అలివేలు రాంరెడ్డి, జడ్పీటీసీ సుంకరి యాదగిరి, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కిరణ్ కుమార్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

'పెండింగ్ బకాయిలు చెల్లించాలి'

నవతెలంగాణ-దేవరకొండ



మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు గత ఆరు రోజులుగా చేస్తున్న సమ్మెలో భాగంగా శనివారం స్థానిక ఎంఈఓ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులు గత ఆరు రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వంలో నేటికీ చలనం లేదన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జే.వెంకట్రాములు, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జే. జంగమ్మ, పున్న జాన్సి, అలివేలు, యాదయ్య, ధనలక్ష్మి, మంగమ్మ పద్మ, జయలక్ష్మి సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులివ్వడంలో కేంద్రం కుట్ర

- సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

నవతెలంగాణ-మర్రిగూడ



రంగారెడ్డి పాలమూరు ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు ఇవ్వకపోవడం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రపూరితమైన చర్య అని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. శనివారం మర్రిగూడ మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు గడుస్తున్న కృష్ణా నదిలో తెలంగాణ వాటా తేల్చకుండా కృష్ణా నదిపై నిర్మిస్తున్న ప్రాజెక్టులకు అనేక రకాలుగా ఆటంకాలు సృష్టిస్తూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేస్తుందని ఆరోపించారు. రంగారెడ్డి పాలమూరు ప్రాజెక్టుకు అన్ని రకాల అనుమతులు ఇవ్వటంతో పాటు జాతీయ హోదా కల్పించాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి ఈదుల బిక్షంరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్, సీపీఐ సీనియర్ నాయకులు ఆకుల రఘుమయ్య, ఎరుకలి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

దైద ఆధ్వర్యంలో కేవీఆర్‌కు స్వాగతం

నవతెలంగాణ-నకిరేకల్



భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాక కార్యదర్శి దైద రవీందర్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని చందంపల్లి స్టేజి వద్ద ఘన స్వాగతం పలికారు. హైదరాబాదు నుండి శాలిగౌరారం మండలంలోని వల్లాల గ్రామానికి వెళ్తుండగా మార్గమధ్యలో చందంపల్లి గ్రామ శివారులో శాలువా కప్పి స్వాగతించారు. స్వాగతం పలికిన వారిలో కౌన్సిలర్ గాజుల సుకన్య, కేతేపల్లీ మండల పార్టీ అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్ యాదవ్, కేతపల్లి పిఎసిఎస్ చైర్మన్ బోల్ల వెంకట్ రెడ్డి , మాజీ చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి, నాయకులు మద లింగ స్వామి, చెరుకు యాదగిరి, ఎండీ. యూసుఫ్, చాణక్య, పందిరి సతీష్, అంజన్, సందీప్, నాగరాజు పాల్గొన్నారు.

కార్మిక మంత్రిని కలిసిన భవన కార్మికులు

నవతెలంగాణ-నకిరేకల్

భవన నిర్మాణ నియోజకవర్గ కార్మికులు శనివారం హైదరాబాదులో కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డిని కలిసి కార్మిక సమస్యలను విన్నవించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కలిసిన వారిలో భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు నాగిళ ప్రసాద్, ఉపాధ్యక్షులు గద్దపాటి సదానందం, ప్రధాన కార్యదర్శి పూడి శ్రీను, సహాయ కార్యదర్శి శిరస్సు నాగరాజు, ప్రచార కార్యదర్శి ఎలిజాల నరేందర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మాచర్ల సైదులు, కోశాధికారి చిట్యాల మహేష్ పాల్గొన్నారు.

రంగానాయక్‌కు డాక్టరేట్

నవతెలంగాణ-పెద్దవూర



పెద్దవూర మండలం కుంకుడుచెట్టు తండా గ్రామానికి చెందిన రమావత్ రంగానాయక్‌కు పేట్రాలజి (జియోలజి) విభాగంలో చేసిన పరిశోధనకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం శనివారం డాక్టరేట్‌ను ప్రకటించింది. ఈయన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జియాలజి సీనియర్ ప్రొఫెసర్ ఎం. శ్రీనివాస్ పర్యవేక్షణలో "పెట్రోలాజికల్ అండ్ జియోకెమికల్ స్టడీస్ ఆఫ్ ద గ్రానిటైడ్స్ అట్ నవాబ్పేట ఏరియా, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ, ఇండియా" అనే అంశంపై చేసిన పరిశోధనకుగాను డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా రమావత్ రంగా మాట్లాడుతూ తన అన్నయ్య రవీందర్ రాథోడ్ సహకారంతో ఈ స్థాయికి వచ్చినట్టు తెలిపారు. తనకు అన్ని విధాలుగా సహకరించిన గురువు ప్రొఫెసర్ ఎం.శ్రీనివాస్‌కు, తనను ప్రోత్సహించినందుకు భార్య శారదకు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రంగాకు డాక్టరేట్ పట్టా రావడం పట్ల పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రయివేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

నిబంధనలను పాటించని ప్రయివేట్ పాఠశాలలపై అధికారులు చర్యలు తీసుకోవాలని తెలంగాణ జాగృతి నియోజకవర్గ కన్వీనర్ కర్ణ కంటి రజనీకాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయివేట్ పాఠశాల యజమాన్యం విద్యార్థుల నుంచి వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నాయని పేర్కొన్నారు. అధికారులు స్పందించి ప్రయివేట్ పాఠశాలలను తనిఖీలు చేయాలని డిమాండ్ చేశారు.



విద్యార్థులకు చట్టాలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల జూనియర్ కళాశాల విద్యార్థులకు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్ అధ్యక్షతన శనివారం విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక మెజిస్ట్రేట్ ఎస్‌కే.ఆరిఫ్ హాజరై విద్యార్థులకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ న్యాయమూర్తులు పోతుల మల్లయ్య, రవి ప్రకాష్, కళాశాల అధ్యాపకులు విశేఖర్, హరిత, మధుసూదన్‌రెడ్డి, ఎస్.శంకర్, స్థానిక న్యాయమూర్తులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

డెంగ్యూ నివారణపై అవగాహనా ర్యాలీ

నవతెలంగాణ-అనంతగిరి



డెంగ్యూ నివారణ మాసోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం త్రిపురవరంలో ఆరోగ్య సిబ్బంది అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న, స్టాఫ్‌నర్స్ రత్నమేరీ కళావతి, విజయకుమార్, శ్రీదేవి, మంగ,మహేశ్వరి, గీత, పద్మావతి, రాధా, కిరణ్,విజయ, మంజుల ,రాధా,తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-చిలుకూరు

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైనదని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు.శనివారం చిలుకూరు మండల కేంద్రంలోని దొడ్డ నరసయ్య భవనంలో జరిగిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొడ్డ వెంకటయ్య ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రెమిడీయాల రాజు, కస్తూరి సత్యం పాల్గొన్నారు.

రసాభాసగా మండలసర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-మోతె

మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ఎంపీపీ ముప్పాని ఆశాశ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశం రసాభాసగా సాగింది.సమావేశం ప్రారంభం కాగానే విద్యుత్ సమస్యపై సమీక్ష నిర్వహిస్తున్నప్పుడు సర్పంచులు సబ్‌స్టేషన్ నుండి విద్యుత్ గ్రామాలకు సరఫరా కావడం లేదని, ఫోన్లు చేసినా సదరు అధికారులు స్పందించడం లేదని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు.రాఘవపురం సర్పంచ్ గుండాల గంగులు మాట్లాడుతూ గ్రామాలలో విద్యుత్ సమస్యను పట్టించుకోకపోవడం వలన ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని, ఎందుకు పట్టించుకోవడం లేదని విద్యుత్ ఏఈని నిలదీశారు. బోడబండ్లగూడెం సర్పంచ్ సాయి మాట్లాడుతూ గ్రామాలకు స్తంభాలు ఉన్న తీగలు ఉండవు తీగలు ఉంటే స్తంభాలు ఉండవు సబ్ స్టేషన్ల నుండి విద్యుత్ రాక విద్యుత్ సమస్యతో తమ గ్రామస్తులు నానా ఇబ్బందులు పడుతున్నారని నిలదీశారు.ప్రయివేట్‌వ్యక్తులు విద్యుత్ విభాగంలో పోస్టు ఇవ్వడం వలన వారు సరిగా పట్టించుకోవడం లేదని వ్యక్తం చేశారు.జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగంధర్‌రావు మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు



సమన్వయంతో పని చేయాలని గుజ్జ దీపిక పిలుపునిచ్చారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత కెసిఆర్ పాలనలో ప్రతి గడపగడపకు సంక్షేమ పథకాలు ఇచ్చారని సంతోషం వ్యక్తం చేశారు.ఆంధ్రా పాలనలో రైతులు నీళ్లు లేక విద్యుత్ రాక రాత్రివేళ పొలాల దగ్గరికి వెళ్లి నానా అవస్థలు పడేవారు అన్నారు కెసిఆర్ రైతులకు రైతు బంధువు రైతు బీమా అందించి అన్నదాతలను ఆదుకుంటున్నారని చెప్పారు రైతుల పండించిన ప్రతి గింజలు కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటున్న ఘనత కెసిఆర్ కి దక్కిందన్నారు పెళ్లయిన యువతులకు కళ్యాణలక్ష్మీ ఇచ్చి మహిళలకు కేసీఆర్ మేనమామగా నిలిచారన్నారు.అంగన్వాడీకేంద్రాల్లో పిల్లలకు ఇచ్చే పౌష్టికాహారం మాయమవుతున్నట్టు చెప్పారు.ప్రయాణికులకు మండల ప్రజలకు ప్రయాణం చేస్తుంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆ రోడ్లకు తారు రోడ్లుగా తీర్చిదిద్ది సౌకర్యం కల్పించాలని ప్రజాప్రతినిధులు అధికారికి సూచించారు.పౌరసరఫరాల శాఖపై సమీక్ష జరుగుతున్నప్పుడు అందులో స్థానిక ప్రజా ప్రతినిధులు గుర్తించని తప్పును జెడ్పీ చైర్‌పర్సన్ కనిపెట్టి సలహాలు, సూచనలు ఇచ్చారు.ఈ సమావేశంలో జెడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు, వైస్‌ఎంపీపీ మైనంపాటి సునీత, ఎంపీడీవో వెంకటాచారి,ఎంపీఓ హరిసింగ్‌నాయక్ పాల్గొన్నారు.



న్యాయవ్యవస్థపై ప్రజల్లో అవగాహన అవసరం

- జిల్లా సీనియర్ సివిల్ జడ్జి శ్రీవాణి

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

ప్రతి మనిషి తన జీవన విధానంలో సక్రమంగా నడుచుకున్నట్టయితే న్యాయవ్యవస్థ మెరుగుపడుతుందని, మనిషి తమ హక్కులతో పాటు విధులను బాధ్యతగా నిర్వర్తించాల్సిన అవసరం ఉందని సూర్యాపేట జిల్లా సీనియర్ సివిల్ జడ్జి జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రెటరీ శ్రీవాణి అన్నారు.శనివారం మండలకేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో లీగల్ సర్వీస్ అథారిటీ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు.మనిషి పుట్టక ముందు నుండి చనిపోయిన తర్వాత కూడా చట్టాలప్రభావం ఉంటుందన్నారు.వాటిని ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోరారు.అన్ని వర్గాల వారు న్యాయస్థానాలు చట్టాలపై అవగాహన కలిగినప్పుడే నేరాల సంఖ్య తగ్గుతుందన్నారు.తప్పు చేసిన వారు ఎట్టి పరిస్థితిలో శిక్ష నుండి తప్పించుకోలేరని వారన్నారు.చిన్న తప్పే కదా అని ప్రోత్సహిస్తే అది ఎక్కడికో దారి తీస్తుందని తెలిపారు.విద్యార్థి దశలో పెరుగుతున్న సాంకేతికపరిజ్ఞానంలో తెలిసి తెలియక జరిగే తప్పులకు ఎన్నో కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో జిల్లా జడ్జిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలోఎంపీపీ మరల స్వర్ణలతచంద్రారెడ్డి, తహసీల్దార్ పుష్ప,అసోసియేషన్ అధ్యక్షులు గొంద్రియాల అశోక్, సెక్రెటరీ పోలేబోయిన నర్సయ్యయాదవ్, చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ సత్యనారాయణపిళ్లే,డీఎల్ఎస్ సీ భ్యులు జైశశిధర్, మారపాట్ల వెంకన్న, ఏడిండ్ల అశోక్, పద్మజ,డిఫెన్స్ కౌన్సిల్ బొల్లెద్దు వెంకటరత్నం, పట్టిపెల్లి ప్రవీణ్, వాణి, సీనియర్ న్యాయవాదులు గుంటూరు మధు,నల్లమల్లహసేన్, దండా వెంకటరెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ గురుచరణ్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు భూపతి రాములు, మల్లేష్,జానయ్య, సైదులు కృష్ణ వెంకటగిరి రాము, తదితరులు పాల్గొన్నారు.

శిగ పిచ్చమ్మ ఆశయాలను సాధిస్తాం

నవతెలంగాణ-అర్వపల్లి

శిగ పిచ్చమ్మ ఆశయాలను సాధిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వెంకటేశ్వర్లు అన్నారు. మండలకేంద్రంలో ఇటీవల మృతి చెందిన సిగపిచ్చమ్మ దశదినకర్మకు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిగపిచ్చమ్మ కుటుంబం సీపీఐ(ఎం)లో కొనసాగుతూ పేద,బడుగు



బలహీన వర్గాల కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బుర్ర శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాంబాబు, మండల కమిటీ సభ్యులు వజ్జే సైదులు, వినయ్ పాల్గొన్నారు.



18 నుండి 21 వరకు మినీ గురుకుల ఉద్యోగుల ధర్నా

నవతెలంగాణ-చివ్వెంల

ఈనెల 18 నుండి 21 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజన మినీ గురుకులంలో (బాలికలు) పని చేస్తున్న ఉద్యోగులు ధర్నాకు ఉంటుందని మినీ గురుకుల ఉద్యోగులు తెలిపారు.శనివారం వారు ఈవిషయమై తహసీల్దార్ రంగారావుకు వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో బి.ప్రతిభ, డి.శ్రీలత, బి.ఉమా ఉన్నారు.

బోధ వ్యాధిగ్రస్తులు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

బోధ వ్యాధిగ్రస్తులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి సాహితీ అన్నారు.శనివారం మండలపరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాపుగల్లులో ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు బకెట్ మగ్గుతో కూడిన ఏడు వస్తువులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యకంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ నిరంజన్,జిల్లా అసంక్రమిత వ్యాధుల అధికారి డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జిల్లా మలేరియా అసిస్టెంట్ షాబుద్దీన్, శ్రీనివాస్, ఆరోగ్య కార్యకర్తలు విజయలక్ష్మి, రూప,పద్మ చంద్రకళ,సుధ, ప్రమీల, ఆశావర్కర్స్ పాల్గొన్నారు.

టీడీపీ మండల అధ్యక్షులుగా గురవయ్య

నవతెలంగాణ-చిలుకూరు

టీడీపీ మండల అధ్యక్షులుగా సాతులూరు గురవయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినదని నల్లగొండ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు కసిరెడ్డిశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన ఆ పార్టీ మండల



సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం చిలుకూరు మండల పార్టీని 14 మంది కమిటీతో నియామకం చేశారు ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొల్లు నర్సయ్య, వైస్‌ఎంపీపీ జనపనేని జానకికృష్ణారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మన సంస్కృతి,సంప్రదాయాలను కాపాడుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

మన సంస్కృతీసంప్రదాయాలను కాపాడుకోవాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.శనివారం పట్టణంలోని 33వ వార్డులో మున్సిపాలిటీ నిధులు 5 లక్షల రూపాయలతో ఆధునికరించిన పీర్లచావిడిని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు.గత ప్రభుత్వాలు ముస్లిములను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకొని వారి సంక్షేమాన్ని విస్మరించారన్నారు. సీఎం కేసీఆర్ ముస్లిముల సంక్షేమానికి పెద్దపీట వేశారని తెలిపారు.అనంతరం ముస్లిం, మైనార్టీ నాయకులు ఎమ్మెల్యేను గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఖదీర్ పాషా, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ నయీమ్, మాజీ సర్పంచ్ షైడిమర్రి సత్తిబాబు,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చందు



నాగేశ్వరరావు,కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మెన్ రహీం, కౌన్సిలర్లు షఫీ,కోట మధు, కందుల చంద్రశేఖర్, షేక్ షఫీ, కల్లూరి పద్మజ,వంటిపులి రమా శ్రీనివాస్, కట్టెబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంక్షేమపథకాల అమలులో అధికారులు శ్రద్ధ చూపాలి

- జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణగౌడ్

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

ప్రభుత్వ పథకాలను అమలు చేసేందుకు ఈ రెండు నెలల్లో అధికారులు శ్రద్ధ చూపాలని జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణగౌడ్ తెలిపారు.శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్యసమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఈనెల 24న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వపనుల శంకుస్థాపనకు సూర్యాపేటకు విచ్చేస్తున్న సందర్భంగా సర్పంచులు, ప్రజాప్రతినిధులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఐకేపీ ధాన్యం కొనుగోలుకేంద్రాల్లో రైతులకు తెలియకుండా క్వింటాల్‌కు ధాన్యాన్ని మినహాయించుకుని అధికారులు దుర్వినియోగానికి పాల్పడుతున్నారని పాతర్లపాడు గ్రామ సర్పంచ్ మల్లయ్య, ఎంపీటీసీ మల్లయ్య అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.మండలకేంద్రంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నప్పటికీ ప్రభుత్వ పథకాలు అమలు కావడం లేదని స్థానిక ఎంపీటీసీ మిర్యాల వెంకటరెడ్డి ఆరోపించారు. తాగునీటి సమస్య గ్రామాల్లో ఎక్కడ ఉన్నా సమస్యను నీటిపారుదల శాఖకు తెలియజేసినట్లయితే మంత్రి సహకారంతో పరిష్కరిస్తామని రవికుమార్ తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె కారణంగా గ్రామపంచాయతీలో చెత్త పేరుకుపోయిందని, పాఠశాలల్లోనూ పారిశుధ్యపనులు



పెండింగ్‌లో ఉన్నాయని తుమ్మలపెన్‌పహాడ్ సర్పంచ్ ఎల్లాచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మర్ల స్వర్ణలత, వైస్‌ఎంపీపీ వెంకన్న, పీఏసీఎస్ చైర్మెన్ కొనతం సత్యనారాయణరెడ్డి, ఎంపీడీవో మల్సూర్‌నాయక్ ,తహసీల్దార్ పుష్ప, ఎంఈఓ ధారాసింగ్, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలి



నవతెలంగాణ-నూతనకల్

ప్రజా సమస్యలను గుర్తించి ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో వెంటనే పరిష్కరించాలని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి సూచించారు,శనివారం నూతనకల్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడారు.పంచాయతీరాజ్ విభాగంపై జరిగిన చర్చల్లో పెదనెమిల గ్రామసర్పంచ్ మరాఠి రామస్వామి మాట్లాడుతూ దిర్శనపల్లి ఎక్స్‌రోడ్డు నుండి పెదనెమిల మీదుగా బిక్కుమల్ల వరకు గతంలో ఉన్న ఆర్అండ్‌బీ రోడ్డు గుంతలమయంకావడంతో ప్రయాణికులు తీవ్రఇబ్బందులు పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు.రోడ్డు వేయాల్సిన బాధ్యత మాది కాదంటూ ఆర్అండ్‌బీ పంచాయతీరాజ్ వారు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.తాళ్లసింగారం గ్రామసర్పంచ్ చూడి లింగారెడ్డి మాట్లాడుతూ మండలంలో మోడల్ స్కూల్ లేకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.విద్యుత్ శాఖపై పలువురు సర్పంచులు మాట్లాడుతూ తాళ్లసింగారం సబ్‌స్టేషన్ పరిధిలో సిబ్బంది, అధికారులు స్పందించడం లేదన్నారు.ఐసీడీఎస్ కేంద్రాల్లో ప్రతినెలా జరిగే ఆరోగ్యలక్ష్మీ సమావేశాలకు సర్పంచులకు సమాచారం ఇవ్వడం లేదని,హాజరు పట్టికలో హాజరు నమోదు చేయడం లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి,పీఏసీఎస్ చైర్మెన్ కనకటి వెంకన్న,ఎంపీడీవో ఇందిర, తహసీల్దార్ జమీరుద్దీన్,నీటి పారుదల డీఈ హరికృష్ణ, ఎంపీటీసీ పన్నాలరమామల్లారెడ్డి, సర్పంచులఫోరం మండల అధ్యక్షుడు చూడి లింగారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గుండురావు, సీడీపీఓ శ్రీవాణి,సూపర్వైజర్లు మంజులత,పద్మ,ఏవో మురళిబాబు తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల శాఖ గ్రంథాలయ పరిస్థితి దారుణం

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల శాఖ గ్రంథాలయం పరిస్థితి దారుణంగా ఉందని బీఎస్పీ సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జి రాపోలు నవీన్ అన్నారు.శనివారం నేరేడుచర్ల శాఖ గ్రంథాలయాన్ని పరిశీలించి మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ కాలంలో, ఉద్యమ ఆకాంక్షను ఊరూరా రగిలించడంలో గ్రంథాలయాల పాత్ర మహోన్నతమైనదన్నారు.గ్రంథాలయాలు సమైక్యాంధ్రప్రదేశ్‌లోను ఒక వెలుగు వెలిగాయని, కానీ నేడు పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో గ్రంథాలయాల పరిస్థితి దారుణంగా ఉందన్నారు.ముఖ్యంగా నేరేడుచర్ల మున్సిపల్‌కేంద్రంలో ఉన్న గ్రంథాలయం అవస్థలు వర్ణనాతీతమని రోడ్డుకు ఆరడుగుల లోతులో గ్రంథాలయం ఉండడం విచిత్రమని, జిల్లాలో ఎక్కడైనా ఇంత దుర్మార్గమైన గ్రంథాలయం ఉన్నదా అని ప్రశ్నించారు.నేరేడుచర్ల ప్రజాప్రతినిధులు ఒకసారి గ్రంథాలయాన్ని సందర్శించి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. గ్రంథాలయం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిందని నిరూపించేందుకు బీఎస్పీ పార్టీ సిద్ధంగా ఉందని, స్వీకరించేందుకు ఎవరన్నా సిద్ధంగా ఉన్నారా అని ఆయన ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు జీలకర్ర రామస్వామి, పట్టణ అధ్యక్షులు కర్రీ సతీష్‌రెడ్డి, నియోజకవర్గ మహిళా



అధ్యక్షురాలు మెండెంరమణ, మండల అధ్యక్షులు తకెళ్ళ నాగార్జున, అమరవరపు వెంకటేశ్వర్లు, పెద్దపంగ సురేష్‌బాబు, మండల ఉపాధ్యక్షులు లోడంగిగోవర్ధన్‌యాదవ్, పట్టణ ప్రధానకార్యదర్శి ఉప్పతల నవీన్, హరీష్‌రావు, స్వరూప్‌రావు, రవి, మిరియాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమపథకాల అమలుతో దళితుల అభివృద్ధి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

వర్గీకరణ దళితుల జీవితాలను మార్చే అంశం కాదని, దళితులు నిజంగా అభివృద్ధి చెందాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి మాదిగ ఉపకులాల్లో అత్యంత వెనుకబడిన నిరుపేదలకు అందించాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు మేక వెంకన్న అన్నారు.శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో మాల మహానాడు జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.వర్గీకరణకు ప్రత్యామ్నాయంగా మాదిగలకు 15శాతం రిజర్వేషన్‌కు అదనంగా మరో 5 శాతం రిజర్వేషన్ మొత్తం 20 శాతం రిజర్వేషన్ కోసం పోరాడాలన్నారు.ప్రైవేట్ లో రిజర్వేషన్ల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.అనంతరం సూర్యాపేట జిల్లా నూతన కమిటీ అధ్యక్షులుగా వల్లమల్ల ప్రకాష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మద్దూరికుమార్, గౌరవ అధ్యక్షులుగా అనుమలపురి రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా కూరపాటి విజయ్, చందా దశరథ, ప్రధాన కార్యదర్శిగా బొప్పని రవి, పట్టణ మహిళా అధ్యక్షురాలుగా చింతమల్ల జ్యోతి, సూర్యాపేట నియోజకవర్గం అధ్యక్షులుగా పోతురాజు రాంబాబు, జిల్లా యువత అధ్యక్షులుగా కోదాడ రాంబాబు, కార్యదర్శులుగా బొల్లెద్దు వెంకటేశ్వర్లు, బొల్లెద్దు మహేందర్, చిదెళ్ళ రాంబాబు లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పిట్టల భాగ్యమ్మ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు ఎడ్ల ముక్కంటి, మాజీ కౌన్సిలర్ అనుమలపురి రామకృష్ణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-మద్దిరాల

మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రైతుబంధు సమితి జిల్లాఅధ్యక్షుడు ఎస్ఏ రజాక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు.అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి పనిచేసి గ్రామాల అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాల సర్పంచులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరిస్తామని సంబంధిత అధికారులు హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో తుంగతుర్తి పీఏసీఎస్ చైర్మెన్ గుడిపాటి సైదులు, సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షులు కుందూరువిష్ణువర్ధన్‌రెడ్డి,జెడ్పీటీసీ



కన్నా సురంభావీరన్నగౌడ్ ఎంపీడీవో సరోజ పాల్గొన్నారు.



కొత్త మైక్రో ఎస్‌యూవీ ఎక్స్టర్ ప్రారంభం

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని రాయనిగూడెం గ్రామ సమీపంలోని సన్‌సాయి హ్యుందాయ్ షోరూం నందు కొత్త మైక్రో ఎస్‌యూవీ ఎక్స్టర్ వాహనాన్ని ఎస్‌బీఐ ఓబీఎస్ సూర్యాపేట జనరల్ మేనేజర్ దేభాశిష్ మిశ్రా,ఆర్ఎం జ్యోతి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా షోరూం మేనేజర్ సయ్యద్ జానిపాషా మాట్లాడుతూ నూతన వాహనం ప్రారంభం ధర రూ.5.99 లక్షల నుంచి మొదలుకొని రూ.9.31 లక్షల మాన్యువల్ ఆటోమేటిక్ వేరియంట్లతో వన్ పాయింట్ టు లీటర్ పెట్రోల్ ఇంజన్ మైలేజీ 19.4 కిలోమీటర్లు మైలేజ్ వస్తుందన్నారు.అలాగే సీఎన్జీ అయితే 1 కేజీకి 29 కిలోమీటర్లు మైలేజ్ వస్తుందన్నారు.సీఎన్జీ వేరియంట్ ధర రూ.8.23 లక్షలు ప్రారంభం ధర ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-నూతనకల్

వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి అన్నారు.మండలకేంద్రంలోని ఆరోగ్య ఉపకేంద్రంలో జన ఆరోగ్యసమితి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ వర్షాకాలంలో తాము నివసించే పరిసరప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధుల బారిన పడకుండా తమను తామే కాపాడుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు జ్యోతి, పుష్ప, హెల్త్ అసిస్టెంట్ నగేష్ , ఆశాలు పాల్గొన్నారు.



అధికారులు ప్రజాప్రతినిధులకు సహకరించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

అధికారులు ప్రజాప్రతినిధులకు సహకరించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి అన్నారు.శనివారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. ముందుగా సమావేశంలో అధికారులు ఆయా శాఖల అభివృద్ధి నివేదికను చదివి వినిపించారు.అనంతరం గ్రామాల్లో పలు సమస్యలపై సభ్యులు ప్రశ్నలు లేవనెత్తారు. కూచిపూడి ఎంపీటీసీ శంకర్‌శెట్టి కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు ఇంటింటికి అందటం లేదని, రైతులు అర్జీ పెట్టుకున్న పొలాల సర్వే చేయడానికి రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదన్నారు.పొలాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు బిగించడానికి రైతుల దగ్గర విద్యుత్ అధికారులు డబ్బులు దండుకోవడాన్ని పలు సమస్యలపై అధికారులను ఘాటుగా ప్రశ్నించారు.అంతేకాకుండా సర్వేయర్ ఏ పనికి రాడు అని రైతులు చెప్పులరిగేలా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కూచిపూడి తొగర్రాయి సబ్‌స్టేషన్ కలిపే నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్అండ్‌బీ రోడ్డుకు మట్టి పోయలేదని, దీనివల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. రైతులకు వ్యవసాయ అధికారులు పంట మార్పిడిపై అవగాహన కల్పించడం లేదన్నారు. ఇంతవరకు ఒక్క రైతుకు కూడా పంట నష్టపరిహారం రాలేదని ఏఈఓను ప్రశ్నించారు.గ్రామాలలో ఆశావర్కర్లు ఉండగా డజన్ల కొద్ది ఆర్ఎంపీలు ఎందుకు పుట్టుకొస్తున్నారని వైద్యాధికారులను ప్రశ్నించారు. ధరణితో రైతులు తలలు పట్టుకుంటున్నారని భూములు ఒకరికి బదులు మరొకరికి భూముల్ని పాస్ పుస్తకాలలోకి ఎక్కడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో వైస్‌ఎంపీపీ మల్లెలరాణి, ఎంపీడీవో విజయశ్రీ, తహసీల్దార్ శ్రీనివాసశర్మ పాల్గొన్నారు.



స్కూల్ బ్యాగ్స్ పంపిణీ

నవతెలంగాణ - భువనగిరి

పట్టణంలోని అర్బన్ కాలనీ , కాకినాడ బస్తీలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 140 మంది పేద విద్యార్థులకు యువ టీం కన్వీనర్ సూదగాని రాజు చేతుల మీదుగా స్కూల్ బ్యాగ్స్ శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్ రెడ్డి ఉపాధ్యాయులు సామ్సన్, శ్రీదేవి, ఇందుమతి గార్లు, యువ టీం సభ్యులు అన్ను కిషోర్, సూదగాని హరీష్, పోత్నక్ సన్నీ, కుసుమ సాయి తేజ, పట్నం ప్రణయ్, ఎదుగని సాయి కిరణ్, దేశెట్టి సాయి చరణ్, వరుణ్ పాల్గొన్నారు.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

18 నుంచి 59ఏండ్ల మధ్య వయస్సు కలిగి, జూన్ 18 వరకు పట్టా పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు ,ఇప్పటి వరకు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోకుండా ఉన్న రైతులు వెంటనే డాక్యుమెంట్లు రైతు వేదికలలో అందజేయాలని మండల వ్యవసాయ అధికారిని పద్మజా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టా పాసు పుస్తకం, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు,రైతు బీమా దరఖాస్తు ఫారం, ఇదివరకే రైతు బీమా చేయించుకున్న రైతులు ఆధార్ కార్డులో ఏమైనా మార్పులు ఉన్నా లేదా మీ నామిని ని మార్చాలనుకున్నవారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు .మార్పులు, చేర్పులు చేసుకోవడానికి ఈ నెల30 చివరితేదని పేర్కొన్నారు.

జిల్లాలో పూల కొనుగోలుకు డిమాండ్

సబ్సిడీతో పాలీ హౌస్ లకు ప్రోత్సాహం ఇవ్వాలి

పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ - భువనగిరి

యాదాద్రిభువనగిరి జిల్లాలో పూల కొనుగోలుకు పెద్ద ఎత్తున డిమాండ్ ఉంది. ఈ విషయాన్ని అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు అటువైపు వెళ్లడం లేదు. పూలు హైదరాబాద్ నుండి కొనుగోలు చేస్తున్నారు. జిల్లాలో పూల సాగుకు అనుకూలమైన భూములు పెద్ద ఎత్తున ఉన్నాయి. జిల్లాలో యాదగిరి గుట్ట యాదాద్రి, పాత గుట్ట సురేంద్రపురి వలిగొండ మండలం వేములకోండ, బీబీనగర్ మండలంలోని అక్కన్న మాదన్న దేవాలయం, బసవ లింగేశ్వర ఆలయం ఆలేరు మండలం కొలనుపాక తోపాటు అతి సమీపంలో ఉన్న జీడికల్ తో పాటు ప్రముఖ దేవాలయాలకు పెద్ద ఎత్తున పూలు అవసరం ప్రతిరోజు ఉంటుంది. రోజుకు వేల రూపాయలు పెట్టి కొనుగోలు చేస్తున్నారు. పండుగలకు ప్రముఖ ఉత్సవాలకు, వివాహ, వ్రతాల సీజన్లో జాతర్లకు పూలు లక్షల రూపాయల్లో కొనుగోలు చేయవలసి ఉంటుంది. రోజుకు లక్ష రూపాయలకు పైగా అమ్మకాలు సాగుతాయి . ప్రతిరోజు హైదరాబాదులో హోల్‌సెల్ తెచ్చి జిల్లాలో పూల వ్యాపారులకు అమ్మకాలు చేస్తారు. వారే కాక పదుల సంఖ్యలో నేరుగా పూల వ్యాపారులు హైదరాబాదుకు వెళ్లి పూలు కొనుగోలు చేసుకుని వస్తారు. జిల్లాకు సుమారు ప్రతిరోజు నాలుగు టన్నుల పూల అవసరం ఉంటుంది. దేవాలయాలు జాతర్లు, ఉరుసు లతో పాటు ప్రజల గృహ అవసరాలు, దసరా, దీపావళి, బోనాల పండుగలు, ప్రముఖుల దినోత్సవం సందర్భంగా పూల అవసరం అధికంగా ఉంటుంది. ప్రభుత్వము ఆ వైపుగా ఆలోచించి పాలీ హౌస్ లలో సాంకేతిక పద్ధతిలో పూల సాగుకు కృషి చేయాలి. లిల్లీ, గులాబీ పూలకు డిమాండ్. గులాబీ, జర్బర, కార్నేషన్, మల్లె, బంతి ,ఆర్కిడ్, లిల్లీ, చామంతి, కనకాంబరాలు పూలతో పాటు దవనము ఇతర ఆకుపచ్చ ఆకుల డిమాండ్ ఉంది.



సబ్సిడీతో పాలీ హౌస్ లకు ప్రోత్సాహం ఇవ్వాలి

పాలి హౌస్ హరితగృహాలలో, ప్రభుత్వము రైతులకు అవగాహన కల్పించి వారి భూములలో సాగు చేసేందుకు కృషి చేయాలని పలువురు కోరుతున్నారు. జిల్లాలో 20 నుండి 35 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉండడం పంటల సాగుకు అనుకూలంగా ఉంటుంది. పూల సాగుకు అవసరమైన ఎర్రటి నెలలు, మురుగునీరు పూర్తిగా ఇంకిపోయే నేలలు ఈ జిల్లాలో అధికంగా ఉన్నాయి. మూడు నుండి నాలుగేండ్ల నుండి పూల ఉత్పత్తి పెరిగి పెద్ద ఎత్తున ఆదాయం సమకూరుస్తుంది. ప్రత్యేక మార్కెట్ కూడా అవసరం లేదు. నేరుగా దేవాలయాలకు సరఫరా చేయవచ్చు జిల్లాలో భువనగిరి జిల్లా కేంద్రంతో పాటు చౌటుప్పల్, బీబీనగర్, పోచంపల్లి, యాదగిరిగుట్ట, ఆలేరు, మోత్కూరు మండలాలలో పూల అమ్మకాలు జోరుగా సాగుతాయి.

రైతాంగ పోరాటాలను ఉధృతం చేయాలి

- రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాటూరిబాలరాజు

నవతెలంగాణ-బీబీనగర్

రైతు సంఘం పోరాటాలను ఉధృతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాటూరు బాలరాజు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని జమిలా పెట్ గ్రామంలో రైతు సంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ అమెరికా పర్యటన సందర్భంగా అనేక వ్యవసాయ ఉత్పత్తులపై సంతకాలు చేశారన్నారు. చిన్న ,సన్నకారు రైతులకు నష్టం కలిగించే వ్యవసాయ ఉత్పత్తులపై అమెరికాకు సుంఖాలు తగ్గించే పద్ధతులు ప్రధానంగా ఆపిల్, బాదానీ ఇంకా 8 వ్యవసాయం ఉత్పత్తులపై సంతకాలు చశారన్నారు. రైతులకు తీవ్ర నష్టం కలిగించే ఒప్పందమని, దీనిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు రేసు రామచంద్ర రెడ్డి, వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు ఎల్లంల సత్యనారాయణ, రేసు శివ సాయి రెడ్డి, చీనాల రాములు, చినాల మల్లేష్, చీనాల శ్రీశైలం, జగదీశ్వరి, సుగుణమ్మ, కేతమ్మపాల్గొన్నారు.

భువనగిరి డిప్యూటీ కలెక్టర్‌గా అమరేందర్

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా డిప్యూటీ కలెక్టర్‌గా పి.అమరేందర్‌ను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం అదనపు కలెక్టర్ గా పదోన్నతి పొంది భువనగిరి ఆర్డీవో విధులు నిర్వర్తిస్తున్న భూపాల్ రెడ్డిని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్‌కు బదిలీ చేశారు. తెలంగాణ రాష్ట్ర లెజిస్టివ్ కౌన్సిల్ చైర్మెన్‌గా విధులు నిర్వర్తిస్తున్న పి అమరేందర్ ను భువనగిరి డిప్యూటీ కలెక్టర్‌గా బదిలీ చేశారు. పి అమరేందర్ శనివారం భువనగిరిలో బాధ్యతలు తీసుకున్నారు.

పద్మశాలి సంఘం జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలిగా అనిత

నవతెలంగాణ-ఆలేరుటౌన్



తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలిగా పాము అనితను నియమించినట్టు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మచ్చ ప్రభాకర్ రావు, జిల్లా అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆగస్టులో జరగబోయే సమావేశంలో నియామక పత్రం అందజేస్తామని తెలిపారు.

కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో కేసీఆర్ దిష్టిబొమ్మ ను దహనం చేశారు. ఈ కార్యక్రమం లో ఆయా సంఘాల నాయకులు పల్లె సంతోష్ గౌడ్, కె.అజయ్, కాస్ రాజు . శివశంకర్, ఉట్కూరు సురేష్, దడిగ అనిల్ ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హెల్త్‌క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని సింగారం గ్రామంలో నేడు నిర్వహించే మెగా హెల్త్ క్యాంపును ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ , గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రారంభిస్తారని, మండలంలోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నాకిర్తి రాజిరెడ్డి కోరారు. మండలకేంద్రంలోని గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన అదేవిధంగా మల్లగూడెం నూతన గ్రామ పంచాయతీ భవనంకు శంకుస్థాపన ,రాజపేట మండల కేంద్రంలో హెల్త్ సబ్ సెంటర్ నూతన భవనంకు శంకుస్థాపన చేయనున్నట్టు తెలిపారు. ఇతి కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, పట్టణ అధ్యక్షులు బెడిధ వీరేశం, మండలసెక్రెటరీ జనరల్ భాస్కర్ గౌడ్,మదర్ డెయిరీ డైరెక్టర్లు గొల్లపల్లి రామిరెడ్డి ,చింతలపూరీ వెంకట్రామిరెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు గౌట లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి సర్ట్ తిరుమలేష్, సర్పంచులు గుంటి మధుసూదన్ రెడ్డి, ఎర్ర గోకుల జశ్వంత్, కర్ల కరుణాకర్ రెడ్డి, చెరుకు కనకయ్య పాల్గొన్నారు.

భట్టి విక్రమార్కను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

హాత్ సే హాత్, జూడో యాత్ర, పీపుల్స్ మార్చ్ పాదయాత్ర దిగ్విజయంగా పూర్తైన సందర్భంగా సీఎల్పీ కార్యాలయంలో శనివారం, సీఎల్పీ నేత, మధిర శాసన సభ్యులు భట్టి విక్రమార్కని ఆలేరు కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. బాబుకి అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలేరు మాజీ శాసనసభ్యులు , జిల్లా ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల సోషల్ మీడియా కన్వీనర్‌గా సురేష్

నవతెలంగాణ - రాజాపేట



బీఆర్ఎస్ మండల సోషల్ మీడియా కన్వీనర్‌గా మండలంలోని జాల గ్రామానికి చెందిన గంధ మల్ల సురేష్‌ను శనివారం ఎన్నుకున్నారు. తన ఎన్నికలకు సహకరించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ సునీత మహేందర్ రెడ్డికి ,బీఆర్ఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, మార్కెట్ చైర్‌పర్సన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, పట్టణ అధ్యక్షులు బెడిదె వీరేశం, మండల సెక్రెటరీ జనరల్ భాస్కర్ గౌడ్,మదర్ డెయిరీ డైరెక్టర్లు గొల్లపల్లి రామిరెడ్డి చింతలపూరీ వెంకట్రామిరెడ్డి రైతుబంధు మండల అధ్యక్షులు గౌట లక్ష్మణ్ మండల ప్రధాన కార్యదర్శి సర్ట్ తిరుమలేష్ సర్పంచులు గుంటి మధుసూదన్ రెడ్డి, ఠాగూర్ ధర్మేంధర్ సింగ్,ఎర్ర గోకుల జశ్వంత్, కర్ల కరుణాకర్ రెడ్డి, చెరుకు కనకయ్య, గొడుగు రాజు, జెళ్ల బిక్షపతి , తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ- ఆలేరురూరల్



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తానని హామీనిచ్చి ఇప్పటివరకు కేవలం రూ.33 వేల వరకే చేసిందని , మొత్తం రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎంమండల కార్యదర్శి దుపటి వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు ఐదేండ్లుగా రుణ మాఫీచేయక పోవడంతో రైతులకు రైతుబంధు డబ్బులు వేసినప్పటికీ వడ్డీలకే పోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు .ఇప్పటికైనా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు నల్ల మాస తులసయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు బండ శ్రీనివాస్ ,పార్టీ నాయకులు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

వరద కాలువను నిర్మించాలి

నవతెలంగాణ -రామన్నపేట

వరద ముంపునకు గురవతున్న చాకలి కుంట నుండి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణ పక్కనుండి వెంకట్రామయ్య చిన్న చెరువు వరకు వరద కాలువను నిర్మించి, ముంపు సమస్యను పరిష్కరించాలని సీపీఐ(ఎం) నాయకులు కందుల హనుమంతు, భావనపల్లి బాలరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఆపార్టీ కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద కాలువ నిర్మాణం చేయాలని అధికారులకు, ప్రజా ప్రతి నిధులకు అనేకసార్లు విన్న వించినా ఫలితం లేదన్నారు. సిసి రోడ్లు అన్ని వీధులలో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.



ఈ సమావేశంలో గొరిగెసోములు, బావండ్ల పల్లి సత్యం, రాసాల రమేష్, మునికుంట్ల లేనిన్, పల్లె సత్యం, కుందూరు వెంకటేశం, ఆది మల్లేశం, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల రాస్తారోకో



నవతెలంగాణ-భువనగిరి

ప్రభుత్వం స్పందించి వెంటనే తమ డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం పట్టణకేంద్రంలోని బాబుజగ్జీవన్‌రామ్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోరేటి రాములు, ఎండీ.ఇమ్రాన్ మాట్లాడుతూ కార్మికులు 6రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి బకాయి బిల్లులుచెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, నాయకులు అన్నేమైన వెంకటేష్, భారతమ్మ, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జిన్న కృష్ణ, ముంతాజ్ బేగం, ఉపాధ్యక్షురాలు వసంత, బుచ్చమ్మ, అనసూర్య, లక్ష్మీ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇండ్లు ఇవ్వాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

నవతెలంగాణ-భువనగిరి



అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇంటిస్థలాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మరిపెల్లి రాములు అధ్యక్షతన మండల సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు ఎక్కడ కూడా ఇండ్లు, ఇంటి స్థలాలు ,ఇవ్వలేదన్నారు. అధికారులు ఇంటింటికి తిరిగి 2000 మంది జాబితాను తయారు చేశారని వారికి ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ ఇంటి స్థలాల కోసం త్వరలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని లబ్దిదారులు ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో భువనగిరి మండల కార్యదర్శి ముదిగొండ రాములు భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వస్తువుల అభిలాష్ పట్టణ సహాయ కార్యదర్శి చింతల మల్లేశం, మండల కార్యవర్గ సభ్యులు ఉడుత రాఘవులు, మండలకౌన్సిల్ సభ్యులు చింతల పెంటయ్య, కోట శంకర్, చిక్క బిక్షపతి, బద్దం వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

18,19వతేదీల్లో గుట్టలో సీఐటీయూ జిల్లా తరగతులు

నవతెలంగాణ -రామన్నపేట



ఈనెల 18,19 లలోయాదగిరిగుట్టలో నిర్వహించే సీఐటీయూ జిల్లా స్థాయి క్లాసులను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగె సోములు కోరారు. శనివారం మండల కేంద్రంలో క్లాసుల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి కార్మికుల కు మోడీ ప్రభుత్వం నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందన్నారు. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వనం ఉపేందర్, వంగాల మారయ్య, గాదె కృష్ణ, భిక్షం, కోయపూరి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

గొంగిడి సునీతకు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని శనివారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ ఫోర్ రెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు,పాశికంటి శ్రీనివాస్, పత్తి వెంకటేష్ ,కుండే సంపత్ ,ఏసీరెడ్డి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సుజాత ఆశయ సాధన కోసం కృషిచేయాలి

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మేజర్ గ్రామ పంచాయతీ సీపీఐ(ఎం) మాజీ వార్డు సభ్యురాలు, మహిళా నాయకురాలు గోపగోని సుజాత ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా తెలిపారు. శనివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో సుజాత ప్రథమ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు ఆమె స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుజాత మహిళల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. వార్డు సభ్యురాలిగా ఎన్నికై అనేక సమస్యలు పరిష్కారం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ బత్తుల శ్రీశైలం, సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్, కౌన్సిలర్ దండ హిమబిందుఅరుణ్‌కుమార్, నాయకులు ఆకుల ధర్మయ్య, ఉష్కాగుల రమేష్, బత్తుల విప్లవ్‌కుమార్, ఎమ్‌డి.ఖయ్యుమ్, దేప రాజు, బత్తుల దాసు, యానాల రాజశేఖర్‌రెడ్డి, వెల్మూరి జంగయ్య, డొంకల యాదగిరి, గంట్ల శంకర్‌రెడ్డి, ఎమ్‌డి.ఖాసీమ్, మహేశ్‌కుమార్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పదో రోజుకు చేరిన జీపీ కార్మికుల సమ్మె



చౌటుప్పల్

నవతెలంగాణ -చౌటుప్పల్

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పట్టణకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సమ్మె శనివారం పదో రోజు కొనసాగింది. ఈ సమ్మెకు సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పది రోజుల నుండి గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె నిర్వహిస్తున్నా ప్రభుత్వం స్పందించి వారి సమస్యలు పరిష్కరించకపోవడం హేయమైన చర్య అన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలుచేయాలని డిమాండ్‌చేశారు. కరోనా సమయంలో గ్రామీణ ప్రాంతంలో కార్మికులు ప్రాణాలు పణంగా పెట్టి ప్రజలకు అనేక సేవలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు వెల్మర్తి నర్సింహా, గుడ్డేటి పాపయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మాండ్ర శ్రీను, జొన్నకంటి దేవయ్య, కొంతం శ్రీనివాస్‌రెడ్డి, ఈసం పెంటయ్య, నక్క బిక్షం, యాదమ్మ, మారమ్మ జయమ్మ పాల్గొన్నారు..



భువనగిరిరూరల్

భువనగిరిరూరల్ : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ కోరారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీకార్మికులు చేపట్టిన సమ్మెశిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపి మాట్లాడారు. కనీస వేతనమివ్వాలని, మల్టిపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు ఎల్లంల వెంకటేష్, ఆఫీస్ కార్యదర్శి వడ్డేబోయిన వెంకటేష్, గ్రామపంచాయతీ మండల జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐలూ జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం భువనగిరి ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా చేస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపి మాట్లాడారు. క్రార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని, ఈఎస్ఐ,పీఎఫ్ ,సౌకర్యం కల్పించాలని కోరారు.

మోటకొండూర్ : గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు మండలకేంద్రంలో చేపటిన సమ్మె సమ్మె పదవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్మికులంతా మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ కొల్లూరు ఆంజనేయులు ,మండల కన్వీనర్ గోసంగి పరమేష్ ప్రభుత్వాన్ని కోరారు.

రాజాపేట,: మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంఎదుట జీపీ కార్మికులు చేపట్టిన సమ్మెకు శనివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య మద్దతు తెలిపారు. నిరసన



ఆలేరురూరల్

కార్యక్రమానికి ఖర్చుల నిమిత్తం రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు కనీస వేతనమివ్వాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎమ్మెల్యే మహేందర్ గౌడ్ బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, బుడిగె పెంటయ్య ,ఇంజ నరేష్ విటల్ నాయక్, రాంజీ నాయక్, యాదగిరి వీరయ్య భాస్కర్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జూకంటి పౌలు డిమాండ్ చేశారు. శనివారం ఆలేరు మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట కార్మికుల సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడుతూ కారోబార్ బిల్ కలెక్టర్లను పంచాయతీ సహాయ కార్యదర్శిగా నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు బండ శ్రీను, అశోక్ ,లజరస్ ,లక్ష్మీ జేఏసీ మండల అధ్యక్షుడు రమేష్ ,కార్మికులు యాకోబు, బాబు ,జాగీర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల చేస్తున్న సమ్మెకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదగాని హరి శంకర్‌గౌడ్ సంఘీభావం తెలిపారు. ఈ సంద్బంగా వారు మాట్లాడుతూ కార్మికులకు శ్రమకు తగిన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జెగ్గర్ల ఆనంద్, క్రిష్ణ గౌడ్ ,బి.జె.పి నాయకులు తూముకుంట గణేశ్ , గులారి నర్సింహ్మ , సిద్దెంకి బాబు , ఎలబోయిన భాస్కర్ , ముక్కెర్ల గణేశ్ , మేగవాత్ రాజ్ కుమార్ నాయక్ , బీమారి రాజు , శ్రీకాంత్ నాయక్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.



మోటకొండూరు



గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలో బోనాల వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలో శనివారం బోనాల వేడుకను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు బోనాలు ఎత్తుకొని, పోతరాజుల ఆటపాటలతో పలువురిని అలరించారు. గ్రామ దేవతలకు నైవేథ్యం సమర్పించి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ బండి వీణఅనిల్‌కుమార్‌రెడ్డి, డైరెక్టర్ ఎస్.లక్ష్మీ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మహేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మెట్టు మహేశ్వర్‌రెడ్డి శనివారం టీపీసీసీ ప్రధానకార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మహేశ్వర్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను కేసీఆర్ పూర్తిగా విస్మరించాడన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల, మున్సిపల్ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, పీపల్‌పహడ్ గ్రామశాఖ అధ్యక్షులు బోయపల్లి అరుణ్‌కుమార్, నల్లంకి వెంకటేశం, చిదుగుల్ల వెంకటేశం, ఎర్ర గౌతమ్, అంగోతు శ్రీను, సిలివేరు సాయి, శ్రీశైలం పాల్గొన్నారు.

బిల్డర్స్ రూఫ్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా

నవతెలంగాణ -వలిగొండరూరల్



మండలకేంద్రంలోని దోనూరు ప్రతాప్ రెడ్డి ఫంక్షన్ హాల్ ప్రక్కన టైల్స్,బిల్డర్స్ రూఫ్ డాట్ కాం కంపెనీ ఆధ్వర్యంలో లక్కీ డ్రా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ బోళ్ళ లలిత శ్రీనివాస్ పాల్గొని లక్కీ డ్రా తీశారు.ఈ లక్కీ డ్రాలో గెలుపొందిన సభ్యుడు ఆత్మకూరు మండలానికి చెందిన పరకాల చంద్రశేఖర్ కు 5వేల రూపాయల క్యాష్ బ్యాక్ అందజేశారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ మేనేజర్ పరకాల లక్ష్మణ్,స్టోర్ మేనేజర్ రాచమల్ల రాము,షోరూం ఇన్ చార్జ్ రోజా మాట్లాడుతూ డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు డాట్ బిల్డర్స్ రూఫ్ డాట్ కాం లో ప్రతిఒక్క సభ్యుడు రిజిస్ట్రేషన్ చేసుకొని,ప్రతి నెల 15 న తీసే లక్కీ డ్రా పాల్గొనాలని సూచించారు. లక్కీ డ్రా లో గెలుపొందిన సభ్యులకు బహుమతులు అందజేస్తున్నట్టు తెలిపారు.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

వ్యవసాయశాఖ 6 వ విడత రైతుబీమా పథకానికి కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం వచ్చిన రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని పట్టా పుస్తకం వచ్చి ఇంతకుముందు దరఖాస్తు చేసుకోని రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి డి.వెంకటేశ్వర్లు శనివారం ప్రకటనలో పేర్కొన్నారు.తేదీ 30 జులై 2023 చివరి తేదీ అన్నారు.పట్టాదారు పాసు పుస్తకము లేదా ధరణిలో డిజిటల్ సంతకం అయి 18 జూన్ 2023 వ తేదీ వరకు వచ్చిన రైతులు మాత్రమే రైతుబీమాకు అర్హులన్నారు.రైతుబీమా చేసుకోవడానికి కావాల్సిన పత్రాలు 1.దరఖాస్తు ఫారం2.రైతు ఆధార్ కార్డు,3.నామిని ఆధార్ కార్డు, 4.రైతు పట్టాదారు పాసుపుస్తకం లేదా 18 జూన్ 2023వ తేదీ వరకు డిజిటల్ సంతకం అయిన ఆన్లైన్ పేపర్,నామిని మైనర్ అయితే అప్పాయింటి మేజర్ అయ్యి 18 ఏండ్లు నిండి ఉండాలన్నారు.14 ఆగస్టు 1964 నుండి 14 ఆగస్టు 2005 తేదీ మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే రైతుబీమాకు అర్హులని పేర్కొన్నారు.ఆధార్ కార్డు ప్రకారం 18 నుండి 59 ఏండ్ల వయస్సు ఉన్న రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు.బీమా చేసుకునే రైతు నేరుగా వ్యవసాయ విస్తరణ అధికారి గారికి దరఖాస్తు ఇవ్వాలన్నారు.అలాగే ఇంతకుముందు రైతుబీమా చేయించుకున్న రైతులు ఆధార్‌కార్డులో ఏమైనా మార్పులు ఉన్నా లేదా మీ నామినిని మార్చాలనుకున్న మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని కోరారు.

బీసీల రాజకీయ ప్లీనరీ సభకు బయలుదేరిన నాయకులు

నవతెలంగాణ-తిరుమలగిరి

హైదరాబాదులో శనివారం జరగనున్న బీసీల రాజకీయ ప్లీనరీ సభకు శనివారం తిరుమలగిరి పట్టణంనుండి బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఎక్స్‌రోడ్డు నుండి బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ బీసీలకు రాజకీయంగా ముందుకు వెళ్లడానికి కోసం, రాజకీయ అధికారం సాధించడం కోసం బీసీ రాజకీయ ప్లీనరీ ద్వారా వివిధ రాజకీయ పార్టీలను శాసించడం జరుగుతుందన్నారు. ఈ ప్లీనరీ అనేది బీసీ తలరాతలను మార్చే ప్లీనరీ, ఈ ప్లీనరీలో భవిష్యత్ కార్యాచరణ, భవిష్యత్‌లో రాజకీయంగా బీసీలు ఎదుర్కోవాల్సిన విషయాల గురించి చర్చ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగట్టు మల్లయ్య, పోరెల్ల లక్ష్మయ్య, కాసాని శ్యామ్‌యాదవ్, దేవులపల్లి గణేష్,వంగరి బ్రహ్మం, వంగరి సోమకృష్ణ, ఎనగందుల రవి, మద్దూరు శేఖర్,మద్దూర్ కృష్ణ మూర్తి అంబదాసు పుట్టబోతుల శంబయ్య, టిల్లు, మారయ్య, చాంద్, విద్యార్థి సంఘం నాయకులు తరలివచ్చారు.

యూత్ కాంగ్రెస్ కుంచమర్తి గ్రామ అధ్యక్షునిగా శంకర్

నవతెలంగాణ-అర్వపల్లి

మండలకేంద్రంలోని కుంచమర్తి గ్రామం యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా తిరుగుడు శంకర్ ను పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ధరూర్ యోగానందచార్యులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి,ఉపాధ్యక్షులు నర్సింగశ్రీనివాస్‌గౌడ్, మండలఅధ్యక్షులు మోరపాక సత్యం, యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షులు శిగ నసీర్‌గౌడ్ శంకర్‌ను సన్మానించారు.ఈకార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఎస్‌కె.జానిపాషా, ఎండి అమ్మినుద్దీన్‌పాషా, నరేశ్, శోభన్, సైదులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ-అర్వపల్లి

విద్యార్థులు క్రీడల్లో రాణించాలని వ్యాయామ విశ్రాంతి ఉద్యోగి ఎల్లంల కొమురెల్లి అన్నారు.శనివారం జాజిరెడ్డిగూడెం ఉన్నత ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు జాజిరెడ్డిగూడెం గ్రామానికి విశ్రాంత వ్యాయమ ఉపాధ్యాయులు ఎల్లెంల కొమిరెల్లి , ఎల్లెంల మన్మోహన్ ,అబ్దుల్లాపూర్ మెట్ ఎల్లెంల శ్రీకాంత్, మనస్విల జ్ఞాపకార్థంగాతన పుట్టినరోజు సందర్భంగా రూ.25 వేల విలువైన క్రీడాసామగ్రిని,మధ్యాహ్నభోజన ప్లేట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలు, ఎస్సై అంజిరెడ్డి, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యకులు పోలేబోయిన కిరణ్, ఎల్లాంలకోమలత, ఉభయ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కె తబిత, సాటిక సుధాకర్, స్కూల్ చర్మన్ మామిడి నాగరాజు,ఉపాధ్యాయులు పగిళ్ళ సైదులు, ఎల్లంల జోషిత శ్రీ యాదవ్ ధన అశ్విత్ యాదవ్ నాయిని మంజుల, కె వెంకటరెడ్డి, సోమయ్య, సుగుణ, ఇందిర, మధుసూదన్, వెంకటేశ్వర్లు, యాదగిరి, లింగమల్లు, దడిపెల్లి వెంకట్, బెల్లి ప్రవీణ్, బొబ్బిలి వెంకన్న, మాధగాని సుదర్శన్, వాడకల లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

దైవదర్శనం చేసుకున్న లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్‌కేంద్రంలో శనివారం నూతనంగా ఎన్నికకాబడిన లయన్స్ క్లబ్ కార్యవర్గం గుట్ట పైన ఉన్న వెంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకుని పూజలు నిర్వహించింది. అనంతరం భక్తులకు పులిహోర, స్వీట్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దాతలు అధ్యక్షులు లయన్ మంద పద్మారెడ్డి, కార్యదర్శి లయన్ కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి లయన్ డాక్టర్ గాదరబోయిన సురేష్‌యాదవ్,సభ్యులు లయన్ ఇమ్మడి వెంకటేశ్వర్లు, లయన్ జలగం రామచంద్రన్‌గౌడ్, లయన్ సోమేశ్, లయన్ లక్ష్మణ్, లయన్ గుండా సంతోష్, యాదగిరి పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటగిరి వెంకట నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్మికులు పెద్ద పది రోజులుగా నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమానికి ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, టౌన్ నాయకులు రాజశేఖర్, నాగరాజు, గాలిషా, నాగులు, ధర్మ సాయి, గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: మండలకేంద్రంలో జీపీ కార్మికుల సమ్మెకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మద్దతు తెలిపి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కె.రాంబాబు, సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య,సైదులు, జీపీ కార్మికులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌టౌన్: మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికుల సమ్మె కొనసాగింది.సమ్మెకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు సంఘీభావం తెలిపి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ



హుజూర్‌నగర్‌లో...

సభ్యులు పల్లె వెంకటరెడ్డి,దుగ్గిబ్రహ్మం,మండలకార్యదర్శి పోసన బోయిన హుస్సేన్,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలంశ్రీను,టౌన్ కార్యదర్శివర్గసభ్యులు జక్కుల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్ష, కార్యదర్శులు షేక్ అస్సాన్‌మియా, కొప్పులవీరారెడ్డి, లాజర్,కొండల్, ఎల్లమ్మ,మరియమ్మ, నాగరాజు, సైదులు,సీహెచ్. శ్రీను,రవి,సునీల్, వినోద్, వీరారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాములు, వెంకటేశ్వర్లు, నవీన్,వినోద్, వెంకన్న, ప్రసాద్,రత్నం, అంజి, ఇందిరమ్మ,భూపాల్, ఆంజనేయులు,పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్: జీపీ కార్మికుల సమ్మెకు సీపీఐ మండలకార్యదర్శి తొట్ల ప్రభాకర్‌గౌడ్ సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ :మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట చేస్తున్న సమ్మెకు ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మేకనబోయిన సైదమ్మ సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ, ఆ సంఘం మండలకార్యదర్శి వెంకన్న, నకిరేకంటి నర్సయ్య, ఒగ్గు మట్టయ్య, ఎల్లమ్మ, ముత్తమ్మ, సైదులు, రవి, రణపంగ శ్రీను, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.


నూతనకల్‌లో...

చివ్వెంల: మండలకేంద్రంలో జీపీ కార్మికుల సమ్మెకు టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత,సీజ్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని దోసపహడ్ మూసి నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను శనివారం అన్నారం బ్రిడ్జి, మాచారం గ్రామ శివారులలో పట్టుకొని సీజ్ చేశామని ఎస్సై నర్సింగ్ వెంకన్నగౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వాల్టా చట్టం కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అనాథపిల్లలకు రోటర్ క్లబ్ చేయూత

నవతెలంగాణ-మోతె

మండలపరిధిలోని రాంపురం తండాకు చెందిన దంపతులు ఓర్సు రాయుడుదేవి గత జనవరి నెలలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.వారి ముగ్గురు పిల్లలు అనాథలుగా మిగిలారు.ఆ పిల్లలను గ్రామంలో శనివారం సందర్శించి హైదరాబాద్ మావేరిక్స్ రోటరీ క్లబ్, రోజ్ చారి టబుల్ ట్రస్టు వారు వారి పోషకాహార నిమిత్తం ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున చేయూతనిచ్చారు.ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ అనాథ పిల్లలకు ప్రతినెలా1000 రూపాయల చొప్పున అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దాతలు ట్రస్టు వ్యవస్థాపకులు దేవ్ అమర్ ఆలంబన ప్రాజెక్టు సమన్వయకర్తలు సూర్యనారాయణ మల్లెల ఉదయ్‌కుమార్‌ప్రసాద్ ,మామిళ్లగూడెం శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం కన్వీనర్ ఎండి జానీమియా పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తా

నాగారం :కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని ఏఐసీసీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు డాక్టర్ వడ్డేపల్లి రవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కాంగ్రెస్ ఏఐసీసీ ఎగ్జిక్యూటివ్ సభ్యునిగా ఎన్నికవ్వడం కోసం సహకరించిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి, దామోదర్‌రెడ్డికి, చెవిటి వెంకన్నకు కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకం ఉంచి బాధ్యతను అప్పచెప్పినందుకు శక్తివంచన లేకుండా పార్టీ బలోపేతం కోసం పని చేస్తానన్నారు.రానున్నకాలంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమనిజోస్యం చెప్పారు.



విద్యార్థులకు ఉచితంగా మంచినీటి సౌకర్యం

నాగారం :నాగారం మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు తాగునీటి ఇబ్బందులు పడుతున్నారు.విషయం తెలుసుక్ను గ్రామస్తులు ఎలుక కర్నాకర్ శనివారం తన తండ్రి ఎలుక సత్తయ్య జ్ఞాపకార్థంగా ఉచితంగా మినరల్ వాటర్ అందజేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగాకర్నాకర్‌ను ఆ పాఠశాల చైర్మెన్, హెచ్ం అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మెన్ చిప్పలపల్లి మల్లేశ్, వెంకటభిక్షం,జాజుల వీరయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లయ్య, ఉపాధ్యాయులు వీరేష్ ,వెంకటమల్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

టీఎంఆర్పీఎస్ మండల అధ్యక్షకార్యదర్శులుగా ఒగ్గు రవి, సందీప్

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండలకేంద్రానికి చెందిన ఒగ్గు రవి, అన్నారం గ్రామానికి చెందిన కొండేటి సందీప్‌లను టీఎంఆర్పీఎస్ మండల అధ్యక్షకార్యదర్శులుగా నియమించామని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్టల శ్రవణ్ తెలిపారు.మండలకేంద్రంలో జరిగిన ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు.ఎస్సీ వర్గీకరణ, ఎస్సీల హక్కులు అనే అంశాలపై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు తప్పెట్ల రాములు, నాయకులు పాల్గొన్నారు.

పాతపెన్షన్ సాధనా సంకల్పరథయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండల పరిషత్ కార్యాలయంలో టీఎస్‌సీపీఎస్ఈయూ ఆధ్వర్యంలో ఈ నెల 16 నుండి తలపెట్టిన పాతపెన్షన్ సాధనా సంకల్పరథయాత్ర పోస్టర్‌ను ఎంపీడీఓ మల్సూర్‌నాయక్,ఎంపీఓ సంజీవయ్యతో కలిసి జిల్లా కోశాధికారి గుయ్యని ప్రసాద్ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు.ఈ నెల 18న మన జిల్లాలో అడుగుపెడుతున్న మన రాష్ట్ర రథసారథి స్థిత ప్రజ్ఞ గారి ఆధ్వర్యంలో జరుగుతున్న పాతపెన్షన్ సాధన సంకల్ప రథయాత్రను ఘనంగా ఆహ్వానిస్తూ జరిగే బైక్‌ర్యాలీలో జిల్లాలోని అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రాథమిక సభ్యులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఈశ్వర్‌కుమార్,స్వామి, బిందుమాధవి, కోటమ్మ,వెంకటేశ్వరరావు, అనీఫ్,విజయ్, ఆనందజ్యోతి పాల్గొన్నారు.

బస్టాండ్ లేని తిరుమలగిరి మున్సిపాలిటీ

నవతెలంగాణ-తిరుమలగిరి

వ్యాపారం వాణిజ్యపరంగా దినదినం అభివృద్ధి చెందుతూ నాలుగు జిల్లాలకు కూడలి అయిన తిరుమలగిరి మున్సిపల్ కేంద్రం తెలంగాణ చౌరస్తాలో బస్టాండ్ లేకపోవడం మూలంగా ప్రజలు ప్రయాణికులు బస్సుల కోసం వివిధ ప్రాంతాలకు వెళ్లడానికి రోడ్డుపై నిలబడి గంటలపాటు ఎదురు చూడాల్సి వస్తుందని పలువురు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం తిరుమలగిరిని మున్సిపాలిటీగా ప్రకటించి సంవత్సరాలు గడుస్తున్న నేటి వరకు కనీసం ప్రయాణికులు నిలబడడానికి బస్ షెల్టర్ నిర్మించడంలో స్థానిక



ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని పలువురు తెలిపారు. జిల్లాలోనే ప్రథమ స్థానంలో ఉన్న తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కు రైతులు రావడం మరియు మండల కేంద్రం నుండి సూర్యాపేట, జనగాం, హైదరాబాద్, వరంగల్, విజయవాడ లాంటి పట్టణాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు తెలిపారు. ప్రతి సంవత్సరం తిరుమలగిరి కి మార్కెట్ సంత మున్సిపాలిటీ పన్నుల రూపంలో లక్షలాది రూపాయల ఆదాయం వస్తున్న కనీసం ప్రయాణికులకు బస్టాండ్ సౌకర్యం కల్పించకపోవడంలో పూర్తిగా విఫలమైందని పలువురు తెలిపారు.బస్ స్టాండ్ లేకపోవడంతో శనివారం మూడు బస్సులు ఎదురెదురుగా ఒకేసారి రావడంతో ఇటు ప్రయాణికులకు, అటు ట్రాఫిక్ కూ అంతారాయం జరిగింది.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి ప్రయాణికులు,ప్రజల సౌకర్యం కోసం బస్టాండ్‌ను నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

సక్రునాయక్‌కు సన్మానం

నవతెలంగాణ-పెద్దవూర

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా స్థాయి ఉత్తమ హెడ్మాస్టర్‌గా అవార్డు అందుకున్న సందర్భంగా పోతునూరు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు, పుర ప్రముఖులందరూ శనివారం స్థానిక రామాలయంలో ప్రధానోపాధ్యాయులు బానోతు సక్రునాయక్‌ను ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి పాటుపడడం, విద్యార్థుల నమోదును పెంచడం, మన ఊరు మనబడి కార్యక్రమాన్ని నిర్వహించడం, ప్రతి విద్యార్థుల తల్లిదండ్రులతో గ్రామ ప్రజలతో మమేకమై పాఠశాల అభివృద్ధికిగాను చేసిన కృషికి అవార్డు దక్కింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు జంగయ్య, నరసింహమ్మా, ఎంపీటీసీ తరి లక్ష్మమ్మ, వెంకటయ్య, ఉపసర్పంచ్ పెండ్యాల లక్ష్మమ్మ జనార్దన్‌రావు, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు పెండ్యాల కొండలరావు, గుణముని, శ్రీనివాస్‌యాదవ్, మార్కెట్ డైరెక్టర్ పొదిల్ల శీను, గుణబోయిన వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, యాదగిరి, సైదులు, ఉపాధ్యాయులు గోవర్ధన్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే శానంపూడి పూజలు

నవతెలంగాణ-దామరచర్ల

మండలంలోని కల్లేపల్లి బంగారు మైసమ్మ దేవాలయంలో హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపుడి సైదిరెడ్డి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ వారు ఆయనకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ భాష్యా నాయక్, ఆలయ ఏఓ కొండారెడ్డి, పాచ్చు నాయక్, సర్పంచ్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



నోట్స్ బుక్స్ పంపిణీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

మండలంలోని జప్తివీరప్పగూడెం గ్రామంలో ప్రైమరీ స్కూల్‌లోని పేద పిల్లలకు గత మూడుసంవత్సరాల నుంచి అందరికి పేలపోలు అచ్చయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు, మనుమల్లు పేలపోలు సైదయ్య ఎనిమిది వేల రూపాయల నోట్స్ బుక్స్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ అనంతరెడ్డి, చిన్న పిచ్చయ్య, తులారం, సత్యనారాయణ ,వెంకట్రాములు ,రహిమత్ ,వెంకటయ్య , గుర్వయ్య, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

లోన్లను ప్రతి ఒక్కరికీ అందించాలి

నవతెలంగాణ-చండూర్



బీసీ కార్పొరేషన్‌లోన్ అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి అందించాలని మున్సిపల్ బీసీ సెల్ అధ్యక్షులు గండూరి నర్సింహా, బీసీ సెల్ అధ్యక్షులు బురుకల దశరథ డిమాండ్ చేశారు. శనివారం మున్సిపల్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తొమ్మిది సంవత్సరాల నుండి బీసీలను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం, బీసీ చేతి వృత్తి దారుల పేరుతో కులాలకు లక్ష అందిస్తామని చెప్పి మరొమారు మోసం చేయడానికి ముందుకు వచ్చిందని ఆరోపించారు. గత ఎన్నికల్లో ఫెడరేషన్ లోన్లు అని మాయమాటలు చెప్పి అధికారం లోకి వచ్చింది.. ఇపుడు బిసి కుల వృత్తుల లోన్లు అని మరోమారు మోసం చేయాలని ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నేర్లకంటి రవికుమార్, పార్టీ నాయకులు పన్నాల లింగయ్య, పట్టణ అధ్యక్షులు తమ్మడబోయిన సైదులు, సోము లింగస్వామి, గంటెకంపు అశోక్, శ్రవణ్ కుమార్, పాల్గొన్నారు.

దోమల నివారణతోనే డెంగ్యూ నిర్మూలన సాధ్యం

నవతెలంగాణ-తుంగతుర్తి

దోమల నివారణతోనే డెంగ్యూ వ్యాధి నిర్మూలన సాధ్యమని హెచ్‌ఈఓ సముద్రాల సూరి అన్నారు.డెంగ్యూ వ్యాధి నివారణ మాసోత్సవాల సందర్భంగా శనివారం మండలకేంద్రంలోని గిరిజన సంక్షేమ, సాంఘిక సంక్షేమ, కస్తూర్బా పాఠశాలలలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి మాట్లాడారు.ఈ మేరకు దోమలు కుట్టడం వలన డెంగ్యూ జ్వరం వస్తుందని,లక్షణాలు కనిపించినట్లయితే వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవాలని సూచించారు.డెంగ్యూ వ్యాధిలో లక్షణాలను బట్టి చికిత్స ఉంటుందని డాక్టర్ పర్యవేక్షణలో పూర్తిగా చికిత్స తీసుకోవాలన్నారు.దోమలు వ్యాప్తి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలన్నారు.ఇంటిలో వినియోగించిన పాత్రల్లో నీరు నిలువ లేకుండా చూడాలని పూలకుండీలు ఫ్రిడ్జ్‌లో నీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని సూచించారు.డెంగ్యూపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దోమల నివారణకు ప్రతి ఒక్కరు చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ గాజుల సోమన్న, లకావత్ యాదగిరి, నర్సింహాచారి, ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ లు శ్యామలత, దుర్గాభవాని, శారద ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆటో దొంగ అరెస్ట్..

- 6 ఆటోలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ నర్సింహారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ఆటోల దొంగను అరెస్టు చేసి నిందితుడి వద్ద నుండి ఆరు లక్షల విలువగల ఆరు ఆటోలను స్వాధీన పరుచుకొని రిమాండ్‌కు తరలించినట్లు నల్లగొండ డీఎస్పీ నరసింహారెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. నల్లగొండ పట్టణంలో గత కొద్ది రోజులుగా ఆటోల దొంగతనం జరుగుతున్న తరుణంలో గత నెల 22న నల్లగొండ పట్టణానికి చెందిన రఫీక్ ఆహ్మద్ మీర్ బాగ్ కాలనిలో పార్కింగ్ చేయగా దొంగతనం జరిగిందని టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై విచారణలో భాగంగా శనివారం హైద్రాబాద్‌లోని గఫూరియా మజీద్ దగ్గర, బొంగు ఖరానా, వొట్లపల్లి, పలక్నామాలో నేరస్తులు ఉన్నారని నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై సురభి సంపత్ తన సిబ్బందితో అక్కడికి వెళ్లారు. నేరస్తుడైన మహ్మద్ సలీంను అదుపులోకి తీసుకొని విచారించినట్టు తెలిపారు. ఆ విచారణలో అతని స్వంత అల్లుడు సయ్యద్ సమీర్‌తో కలిసి 8 ఆటోలు దొంగతనం చేశామని ఒప్పుకున్నారు. దొంగిలించిన ఎనిమిది ఆటోలలో 6 ఆటోలు మహ్మద్ సలీం వద్ద నుండి స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. మిగిలిన 2 ఆటోలతో నేరస్తుడు సయ్యద్ సమీర్ పరారీలో ఉన్నాడు. ఈ కేసును డీఎస్పీ సూచన మేరకు, టూ టౌన్ సిఐ నాగ దుర్గ ప్రసాద్, ఎస్‌హెచ్ఓ నాగరాజు, పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది మహమ్మద్ శంశోద్దీన్, ఎస్. శంకర్, బాలకోటిలను డీఎస్పీ అభినందించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్ఐలు సంపత్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

అంబటి పూడివెంకటరత్నం జయంతి

నవతెలంగాణ-చండూరు

కవి అంబటిపూడి వెంకటరత్నం జయంతిని శనివారం చండూరులో నిర్వహించారు. కవికి తగిన గుర్తింపు రాలేదని, జ్ఞానపీఠ అవార్డును ప్రకటించాలని చండూరు సాహితీ మేఖల సంస్థ సభ్యులు సామూహికంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. సాహితీ మేఖల ప్రధాన కార్యదర్శి పున్న అంజయ్య శనివారం చండూరులో జరిగిన సాహితీవేత్త అంబటిపూడి 115 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సాహితీ మేఖల వ్యవహర్త మంచుకొండ చినబిక్షమయ్య, సభ్యులు మద్దోజు సుధీర్‌బాబు, తాడిశెట్టి గంగాధర్, రావిరాల లక్ష్మీనారాయణ, తడకమళ్ళ వెంకన్న, స్వర్ణకార సంఘం అధ్యక్షులు యం. వెంకటాచారి,అర్చకులు హరికిషన్, బ్రహ్మాచారి,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ట్రిబుల్ ఐటీలో జెడ్పీ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

నిన్న మొన్న వెలువడిన ట్రిబుల్ ఐటీ ఫలితాలలో కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు బాసర ట్రిబుల్ ఐటీలో సీటు సాధించి ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంద సత్యనారాయణ ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు స్వీట్లు తినిపించి అభినందించారు. రెండవ జాబితాలో బీసీబీ కేటగిరిలో గిరి ప్రణీత బాసర ట్రిబుల్ ఐటీలో సీట్ సాధించగా, మొదట కేటగిరిలో ఎం.శృతి, ఆర్.అనిల్, ఎం.నగేష్ మొత్తం ఈ సంవత్సరం పాఠశాలలో నలుగురు విద్యార్థులు ట్రిబుల్ ఐటీలో సీట్లు సాధించి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకొచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూర్యనాయక్, కొర్ర లోక్య నాయక్, జనార్ధన్, నల్ల నరసింహ, దేవకుమార్, లింగారెడ్డి, హజార్ అలీ, చంద్రయ్య, నరసింహచారి, నీరజ, నాగేంద్రమ్మ, సరస్వతి, కలమ్మ, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓపీఎస్ సాధన సంకల్ప రథయాత్రను విజయవంతం చేయండి

నవతెలంగాణ-కోదాడరూరల్

పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర ఈనెల 18న పట్టణంలో జరగనున్న నేపథ్యంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగుల సైదులు, డివిజన్ ప్రధాన కార్యదర్శి సీరంగి ఏడుకొండలు కోరారు. శనివారం పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలు తిరుగుతూ సంకల్ప రథయాత్రకు సంబంధించిన పోస్టర్లు కరపత్రాలను విడుదల చేశారు.ధనిక రాష్టమైన తెలంగాణలో సాధారణ ఎన్నికలకు ముందుగానే సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఎండి షరీఫ్‌బాబా, తహసీల్దార్ శ్రీనివాసశర్మ, సూపరింటెండెంట్ వెంకన్న, టీఎస్‌సీపీఎస్‌పీయూ డివిజన్ బాధ్యులు జయంత్, ముక్తార్, రాంబాబు, శ్రీనివాసరావు, సీపీఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.



చెత్తను సేకరించిన సర్పంచ్, ఉప సర్పంచ్

నవతెలంగాణ-కట్టంగూరు

పంచాయతీ కార్మికులు తమ సమస్యలకు పరిష్కారం కొరకు గత పది రోజులుగా సమ్మె చేస్తుండడంతో గ్రామాలలో చెత్త చెదారం పేరుకుపోయింది. ప్రజల ఇబ్బందులను గుర్తించిన గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ చెత్త సేకరణ పనికి పూనుకున్నారు. పంచాయతీ ట్రాక్టర్‌ను తీసుకొని వీధి వీధి తిరిగి చెత్తను సేకరించిన సంఘటన శనివారం మండలంలోని ఇస్మాయిల్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. సమ్మె కారణంగా గ్రామాలలో చెత్త పేరుకుపోవడంతో ప్రజల నుంచి తీవ్ర అభ్యంతరాలు రావడంతో ఆ గ్రామ సర్పంచ్ పులిగిల్ల ఆంజనేయులు, ఉపసర్పంచ్ జాల ఆంజనేయులు పంచాయతీ ట్రాక్టర్‌ను తీసుకొని వీధి వీధి తిరుగుతూ ప్రజల నుంచి చెత్తను సేకరించారు. ప్రభుత్వం తొందరగా పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు.



రోడ్డు ప్రమాదంలో ఎంజీయూ విద్యార్థి మృతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రోడ్డు ప్రమాదంలో ఎంజీ యూనివర్సిటీ విద్యార్థి మృతి చెంది మరొకరికి రెండు కాళ్లు విరిగిన సంఘటన శనివారం నార్కట్‌పల్లి- అద్దంకి రహదారిపై చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై సైదాబాబు తెలిపిన వివరాల ప్రకారం...ఎంజీ యూనివర్సిటీలో బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్న కరీంనగర్ జిల్లాకు చెందిన కొనికంటి మధు కిరణ్, హైదరాబాద్‌కు చెందిన గుంటి మనోజ్, నార్కట్‌పల్లి నుంచి ఎంజీ యూనివర్సిటీ కి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వెనుక నుండి అతివేగంగా నిర్లక్ష్యంగా వస్తున్న లారీ ఢీ కొట్టింది. దీంతో కొణికంటి మధు కిరణ్(20) అక్కడికక్కడే మృతిచెందగా మనోజ్‌కు రెండు కాళ్లు విరిగాయి. మనోజ్ కుమార్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

లక్కీడ్రా ద్వారా లబ్దిదారుల ఎంపిక

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని యాతవాకిళ్ళలో శనివారం రెండు పడక గదుల ఇండ్ల లబ్దిదారుల ఎంపిక లక్కీ డ్రా పద్ధతి ద్వారా 20 మందిని ఎంపిక చేశారు.అందులో భాగంగా మొదటగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు వచ్చిన 231 దరఖాస్తులలో థర్డ్ పార్టీ ఎంక్వయిరీ ద్వారా 29 మందిని ఎంపిక చేశారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాని 9 మందికి ఇండ్ల ప్లాట్లు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జగన్‌నాయక్,సర్పంచ్ కోలాహలం లక్ష్మీనర్సింహారాజు, మాజీ సర్పంచ్ కోలాహలంకృష్ణంరాజు, ఎల్లావుల నాగయ్యయాదవ్, శాంతి, నర్సింహారెడ్డి, కొత్తూరు వెంకన్న, బైరునాగయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

ఆగస్టు 2వ వారంలో చలో హైదారాబాద్

నవతెలంగాణ -భువనగిరి

ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కోసం ఆగస్టు 2వ వారంలో నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని లక్షలాదిమందితో విజయవంతం చేయాలని విశ్వరూప మహాసభ ఇన్చార్జి వేల్పుల సూరన్న విజ్ఞప్తి చేశారు. శనివారం భువనగిరిలో ఎంఎస్పీ ,ఎంఆర్పీఎస్ ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చిన బీజేపీ వర్షాకాలం పార్లమెంటు సమావేశంలో వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా కో ఇన్‌చార్జి కనకం రవి మాదిగ, జిల్లా కో ఆర్డినేటర్ నల్ల చంద్ర స్వామి ,దుబ్బ రామకృష్ణ , జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, జిల్లా కో కన్వీనర్ నల్ల బాలరాజు సందెల శ్రీనివాస్, దుబ్బ దానయ్య పాల్గొన్నారు.

బీటీ రోడ్డు మంజూరు పట్ల హర్షం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

వలిగొండ మండలం లోతుకుంట గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేసినందుకు శనివారం భువనగిరిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లోతుకుంట గ్రామస్తులు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని కలిసి హర్షం వ్యక్తం చేశారు. గత పాలకులతో పోలిస్తే ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి నాయకత్వంలోనే నియోజకవర్గం బాగా అభివృద్ధి చెందుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు.

అమరులకు నివాళులు

నవతెలంగాణ-ఆలేరురూరల్

హైదరాబాద్‌లోని గన్‌పార్కులోని తెలంగాణ అమరవీరుల స్థూపాలకు మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి శనివారం నివాళులర్పించారు . ఆయన వెంట ఆలేరు మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి ఉన్నారు.

జాతీయ నాయకుల చిత్రపటాలు బహూకరణ

నవతెలంగాణ-రామన్నపేట

ఎన్నారం గ్రామ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థి మోక్షిత్ చారి పుట్టినరోజు సందర్భంగా శనివారం విద్యార్థి తల్లిదండ్రులు మూసోజు మహేశ్వర చారి - జ్యోతి వెయ్యి రూపాయల విలువైన జాతీయ నాయకుల చిత్ర పటాలను పాఠశాలకు బహూకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొజ్జ రాజగోపాల్, ఉపాధ్యాయ బృందం వారిని అభినందించారు.

వాటర్ క్యాన్లు పంపిణీ

నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని బైరం నగరం గ్రామంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 300 వాటర్ క్యాన్లను శనివారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోండ్రాజు వెంకటేశ్వరరాజు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు విజేందర్ రెడ్డి ,వార్డు సభ్యులు అమృతం బాలరాజు ,ప్రధాన కార్యదర్శి చాడ రాజు, మైనార్టీ అధ్యక్షులు ఎండి.ఇమ్రాన్ ఖాన్ ,గ్రామ యూత్ శాఖ అధ్యక్షులు బండపల్లి మహేష్ ,సీనియర్ నాయకులు మల్లేష్, వేణు ,క్రాంతి ,రాజు ,సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాలుకుంటూ వ్యాధి నివారణకు టీకాలు

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో మదర్ డెయిరీ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం నుండి సుమారు 400 పశువులకు గాలికుంటు నివారణా వ్యాక్సినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో మదర్ డెయిరీ మేనేజర్ చైతన్య కృష్ణ ,పాల సంఘం చైర్మెన్ కడకంచి కృష్ణ ,రూట్ సూపర్‌వైజర్ శ్రీనివాసులు ,వెటర్నరీ డాక్టర్లు గోపాలమిత్ర అసిస్టెంట్ ,డాక్టర్లు , పాల తదితరులు పాల్గొన్నారు.

యాదవ విద్యావంతుల మండల అధ్యక్షులుగా సృజన్‌యాదవ్

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పురపాలక కేంద్రానికి చెందిన దొడ్డమోని సృజన్ యాదవ విద్యావంతుల ఐక్యవేదిక మండల అధ్యక్షునిగా నియమిస్తున్నట్టు జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి ఆనంద్ యాదవ్ ప్రకటించారు . ఈ సందర్భంగా శనివారం నియామక పత్రం అందజేసి సన్మానించారు. తన నియామకనికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు పలకాని వెంకటేష్ యాదవ్, గుండబోయిన అయోధ్య యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుద్ఘాతంతో జేఎల్ఎం మృతి

నవతెలంగాణ -ఆలేరుటౌన్



విద్యుత్ ప్రమాదానికి గురై జేఎల్ఎం మృతి చెందిన సంఘటన శనివారం ఉదయం యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ..ఆలేరు పట్టణంలోని బీసీ కాలనీ కి చెందిన సుంకరి రామకృష్ణ (41) భువనగిరి పట్టణంలోని సబ్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. సబ్ స్టేషన్ లో పనిచేస్తున్న క్రమంలో బ్రేకర్లు చెక్ చేస్తుండగా విద్యుత్ ప్రమాదానికి గురయ్యాడు. మృతునికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. 2020 సంవత్సరంలో జేఎల్‌ఎంగా విధుల్లో చేరాడు. మృతునికి ఇంకా రెగ్యులర్ కానట్టు తెలుస్తుంది. విధులలో ప్రమాదానికి గురై మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. రామకృష్ణ మృతిపట్ల పట్టణానికి చెందిన పలువురు, ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.

కబ్జా కోరల్లో శ్మశాన వాటిక

నవతెలంగాణ -భువనగిరి

స్థానిక 17వ వార్డుకు సంబంధించిన శ్మశాన వాటికలోని గోరీలను కబ్జా చేసి దహన సంస్కారాలను అడ్డుకున్నారని ఆరోపిస్తూ స్థానిక ప్రజలు శనివారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 120 ఏండ్లుగా ఇక్కడ స్థానికులు మృతి చెందిన వారిని ఖననం చేసి గోరీల రూపంలో కట్టుకున్నారని తెలిపారు. ఈ స్థలంపై కన్నేస్తా రియల్ ఎస్టేట్ వ్యాపారులు గౌరీలను నేలమట్టం చేయడం బాధాకరమన్నారు. ఆ భూమిని చదును చేసి ప్లాటుగా విభజించారన్నారు.శనివారం స్థానికుల్లో ఒకరు మృతిచెందగా వారు దహన సంస్కారాలు వెళ్లగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు అడ్డుకున్నారని పేర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు పెద్ద ఎత్తున శ్మశాన వాటికకు చేరుకుని వారికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్కడ నుండి వెళ్లిపోయారు అనంతరం దహన సంస్కారాలు చేశారు. అనంతరం స్థానికులు దాన కార్యక్రమం పూర్తిచేసుకుని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు స్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేయకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సెలర్ చెన్న. స్వాతి మహేష్, కడారి ఉమ



దేవి వినోద్, గంటేపాక జంగయ్య, నాయిని కృష్ణ రెడ్డి, సత్యం రెడ్డి, ప్రసాద్, యాదగిరి, శంకర్, జగన్,శ్రీను, దశరథ. శ్రీ రాం నగర్ స్థానికులు పాల్గొన్నారు.

మైనార్టీ యూత్ బిల్డింగ్ నిర్మించాలని వినతి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు మైనారిటీ యూత్ బిల్డింగ్ నిర్మించాలని కోరుతూ శనివారం డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం, మస్జీద్ కమిటీ సదర్ అజ్మాత్ , కోప్షన్ మెంబెర్ మొహమ్మద్ రియాజ్, మైనారిటీ పట్టణ కమిటీ అధ్యక్షులు షాబు, అంజద్, అల్తాఫ్, జమాల్ పాల్గొన్నారు.

మళ్లీ బీఆర్ఎస్ గెలువాలి

కో అప్షన్ సభ్యుడు గౌసోద్దీన్ ఖురేషి

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

మళ్లి బీఅర్ఎస్ అధికారంలోకి రావాలని కో అప్షన్ సభ్యుడు యండి.గౌసోద్దీన్ ఖురేషీ అన్నారు.మండల కేంద్రంలో ఆయన బీఅర్ఎస్ మండల అధ్యక్షులు కత్తుల లక్ష్మయ్యను సన్మానిచారు. కేసీఆర్ మూడవ సారి ముఖ్యమంత్రిగా గెలవటానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు యండి.రహీం షరీఫ్ తదితరులు పాల్గొన్నారు .



పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -భువనగిరి

ఈ నెల 18,19తేదీల్లో మండలకేంద్రాల్లో ఉపాధ్యాయ , విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న బైకుర్యాలీలు నిరసన కార్యక్రమాల పోస్టర్‌ను శనివారం జిల్లాకేంద్రంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 12 న జిల్లా స్థాయిలో ర్యాలీలు, ధర్నా లు , ఆగస్టు మూడో వారంలో జిల్లా కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశాలు, సెప్టెంబర్ 1న హైదరాబాదులో మహాధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూఎస్‌పీసీ జిల్లా ప్రతినిధులు మెతుకు సైదులు, ఎస్. భాస్కర్, ఎస్ లక్ష్మి నర్సింహ రెడ్డి, బి. బాలయ్య , ఎం సత్తయ్య, బి. క్రిష్ణ ,పి మురళి, సయ్యద్ అలీ, బి జంగారెడ్డి, బి బాల నర్సయ్య, శ్రీనివాసా చారి పాల్గొన్నారు.

బతుకమ్మ ఆడి స్కూల్ స్వీపర్స్ నిరసన

నవతెలంగాణ - భువనగిరి

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 14 రోజులుగా సమ్మె చేస్తున్న స్కూల్ స్వీపర్సు శనివారం బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. కనీస వేతనమివ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ స్వీపర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు గాదె చంద్రయ్య,ప్రధాన కార్యదర్శి వడ్డేమాను నరసింహ,,ఉపాధ్యక్షులు బైరు జంగయ్య,సహాయకార్యదర్శి ఐ వెంకటేష్,కోశాధికారి తుమూకుంట రమేష్,కార్యవర్గ సభ్యులు బాలమని,తడక బిక్షపతి,మల్లెల స్వామి, వి బిక్ష పతి పాల్గొన్నారు.

ఎజాజ్‌కు సన్మానం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షునిగా ఎన్నికైన ఎంఎ.ఎజాజ్‌ను శనివారంపట్టణకేంద్రంలో కాంగ్రెస్‌జిల్లా ప్రధానకార్యదర్శి ఎండి.మజార్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎండి.రషీద్, సంపత్ ,పూర్ణం, బిసా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

లోకేష్‌కు సన్మానం

నవతెలంగాణ- ఆలేరు రూరల్

ఆలేరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కల్వకుంట్ల లోకేష్ ఇటీవల జరిగిన కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాలు యూత్ జోడో బూతు సభ్యత్వాలు ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ డోర్ టు డోర్ ప్రచారంలో చురుగ్గా పాల్గొన్నాడని అధిష్టానం తెలుసుకొని శనివారం ఏఐసీసీ సెక్రెటరీ యూత్ కాంగ్రెస్ నేషనల్ ఇన్‌చార్జి కృష్ణ అల్వాల్ లోకేష్ కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ అధ్యక్షునిగాకోటినాయక్

నవతెలంగాణ-బొమ్మలరామారం



యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ అధ్యక్షునిగా భూక్య కోటినాయక్ శనివారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతులమీదుగా నియామక పత్రం అందుకున్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు శివసేన రెడ్డి, ఆలేరు ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య, జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్ , అసెంబ్లీ అధ్యక్షుడు నందరాజ్ గౌడ్, మండల ఎంపీటీసీ లకు, సర్పంచ్ లకు ,మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



టైమ్స్ జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

నవతెలంగాణ- భువనగిరి రూరల్

జిల్లా న్యాయసేవ అధికార సంస్థ, భువనగిరి టైమ్స్ జూనియర్ కాలేజి సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం న్యాయ విజ్ఞాన అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి, ఇన్‌చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె మారుతీదేవి మాట్లాడుతూ విద్యార్థులు చట్టాల పైన అవగాహన పెంచుకోవాలన్నారు. పోక్సో చట్టాలు, ఎన్ డీపీఎస్ చట్టం, ఈవ్ టీజింగ్, మానవ అక్రమ రవాణా , ర్యాగింగ్ చట్టాలపై వివరించారు. అనంతరం ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి , జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కె మురళీమోహన్ మాట్లాడుతూ న్యాయ సేవాధికార సంస్థ చట్టం యొక్క లక్ష్యాలను, పరిధులను వివరించారు. లోక్ అదాలత్‌ల ద్వారా సత్వర న్యాయం అందించబడుతుందన్నారు. భువనగిరి ట్రాఫిక్ సిఐ మధుసూదన్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సాంసంగ్ జోసెఫ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం న్యాయవాదులు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎస్ జైపాల్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ గాదెపాక శంకర్, కళాశాల కరస్పాండెంట్ అవినాష్ కుమార్, రాయ్, ప్రిన్సిపాల్ వెంకన్న, కళాశాల లెక్చరర్స్ పాల్గొన్నారు.